RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 233 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

బుధవారం 28, డిసెంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## యూఎస్ విద్యార్థి వీసాలు మరింత సరళం

**ఎక్కువ అవకాశాలు ఇచ్చేలా నిబంధనల సడలింపు**



న్యూయార్క్,డిసెంబర్27(ప్రజామంటలు): అమెరికాలో ఉన్నత చదువులకు వెళ్లాలనుకుంటున్న వారికి వీసా నిబంధనలు సరళీకృతం కానున్నాయి. ఈ విషయంలో అమెరికా మరో మారు ఉదార నిర్ణయం తీసుకుంది. అగ్రరాజ్యం అమెరికా విద్యార్థి వీసా ఇంటర్వ్యూలకు సంబంధించి తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.

మిగతా... 2లో

## లింగవివక్ష లేకుండా పిల్లలను తీర్చిదిద్దాలి

- బాల్యం నుంచే సంస్కారం నేర్పాలి
- మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి
- కేశవ మెమోరియల్‌ను సందర్శించిన రాష్ట్రపతి ముర్ము



హైదరాబాద్,డిసెంబర్27(ప్రజామంటలు): సమాజంలో మహిళలను చిన్న చూపు చూడకూడదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మహిళలు, పురుషులు అందరూ సమానమే అని చెప్పారు. అర్ధ నారీశ్వరుడు లాగా మహిళ, పురుషుడు ఇద్దరు సమానమే అని చెప్పారు. విద్యార్థులకు, చిన్న పిల్లలకు బాల్యం నుంచే సంస్కారం నేర్పించాలన్నారు. పిల్లలకు చిన్నా, పెద్ద, మహిళల పట్ల ఎలా ఉండాలో తల్లి తండ్రులు నేర్పించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ ఇన్ స్టిట్యూట్‌ను సందర్శించిన ఆమె.. విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. విద్యార్థులకు

మిగతా... 2లో

## దేశవ్యాప్తంగా అప్రమత్తం

- కరోనా వ్యాప్తి నేపథ్యంలో అప్రమత్తం
- ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్ నిర్వహణ
- ఢిల్లీలో పరిశీలించిన కేంద్రమంత్రి మాండవీయ
- గాంధీ ఆస్పత్రిలో అధికారుల పరిశీలన

న్యూఢిల్లీ,డిసెంబర్27(ప్రజామంటలు): కోవిడ్ కలవరం మళ్లీ మొదలైన నేపథ్యంలో.. మంగళవారం దేశవ్యాప్తంగా హాస్పిటళ్లలో మాక్ డ్రిల్ చేపట్టారు. ఒకవేళ కేసులు పెరిగితే అప్పుడు తీసు కోవాల్సిన చర్యల గురించి ఆస్పత్రులు అన్నీ సంసిద్ధం అవుతు న్నాయి. కరోనా వైరస్ మరోసారి విజృంభిస్తున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. మహమ్మారి కట్టడి చర్యలు తీసుకుంటున్నాయి. ఎలాంటి పరిస్థితి అయినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని నిర్ణయించిన నేపథ్యంలో అన్ని రాష్ట్రాలు కొవిడ్ సన్నద్ధతపై దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నాయి. దేశంలోని



అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో మాక్ డ్రిల్ కొనసాగుతోంది.. ఆరోగ్య సౌకర్యాలు, ఐసోలేషన్ బెడ్లు, ఆక్సిజన్, ఐసీయూ బెడ్లు, వెంటిలేటర్లు, డాక్టర్లు, నర్సులు,

మిగతా... 2లో



## ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- రైతు సమస్యలపై కదం తొక్కిన బిజెపి
- కలెక్టరేట్ల ముందు పెద్ద ఎత్తున ధర్నాలు
- వెంటనే రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్

హైదరాబాద్,డిసెంబర్27(ప్రజామంటలు): బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ఆందోళనలకు దిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నిరసన కార్య క్రమాలు చేపట్టింది. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆందో ళనలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో రైతుధర్నా, రైతు దీక్ష పేరుతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు

మిగతా... 2లో

## తెలంగాణ సంక్షేమ పథకాలు అద్భుతం

**అభినందించిన పంజాబ్ స్పీకర్ కుల్తార్ సింగ్**

హైదరాబాద్,డిసెంబర్27(ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పటికీ అద్భుతాలు చేస్తున్నదని, దేశ స్థాయిలో పేరు వచ్చిందని పంజాబ్ స్పీకర్ కుల్తార్ సింగ్ ప్రశంసించారు. ఇక్కడ అమలవుతున్న పథకాలు ఆదర్శంగా



ఉన్నాయని అన్నారు. పేదల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు అభినంద నీయమని అన్నారు. ఉచిత విద్యుత్, నిరంతర విద్యుత్ ఆదర్శంగా ఉందన్నారు. రైతుబంధు, రైతుబీమ పథకలతో రైతుల్లో భరోసా నింపారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభను పంజాబ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ సర్దార్ కుల్తార్ సింగ్ సంధ్వాన్ మంగళవారం సందర్శించారు. శాసనసభ ప్రాంగణానికి చేరుకున్న కుల్తార్ సింగ్‌కు రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాసనసభ నిర్వహణ, పనితీరుని కుల్తార్ సింగ్‌కు వివరించారు.

## నేటి నుంచి రైతుబంధు నగదు జమ

- బిజెపిది డబుల్ కాదు.. ట్రబుల్ ఇంజన్ సర్కార్
- ఉద్యోగాలు ఇచ్చేది మనం.. ఊడగొట్టేది వారు
- పక్కనున్న కర్నాటకలో కూడా మన సంక్షేమం లేదు
- నేటినుంచి రైతుబంధు నగదు జమ చేస్తామన్న హరీష్ రావు
- కోహిర్ మండలం దిగ్వాల్‌లో డబుల్ బెడ్రూం ఇళ్ల ప్రారంభం
- జహీరాబాద్‌లో అభివృద్ధి పైలాన్ ఆవిష్కరణ
- సంగారెడ్డి జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి


సంగారెడ్డి,డిసెంబర్27(ప్రజామంటలు): బీజేపీది డబుల్ ఇంజన్ సర్కార్ కాదు ట్రబుల్ ఇంజన్ సర్కార్ అని మరోమారు ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. పక్కన ఉన్న కర్ణాటకలో బీజేపీ సర్కార్ ఉన్నా.. మన రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు కర్ణాటకలో ఎక్కడ ఉన్నాయన్నారు.

బుధవారం నుంచి రైతుల ఖాతాల్లో రైతుబంధు సాయాన్ని జమచేసి, అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఎంపీపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణికరావు, చేనేత కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్‌తో కలిసి సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం దిగ్వాల్‌లో డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రారంభించి, లబ్దిదారులకు సర్టిఫికెట్లు అంద జేశారు. సంగారెడ్డి జిల్లాలో ఆయన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జహీరాబాద్‌లో రూ.97 కోట్లతో నిర్మిస్తున్న అభివృద్ధి పనుల



పైలాన్‌ని మంత్రి మంత్రి హరీష్ రావు మంగళ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రం తీరును ఎండగట్టారు. నియ్యత్ ఉంటే బర్కత్ ఉంటది..

మిగతా... 2లో



## ఎయిర్‌పోర్టుల్లో 3డి స్కానర్

**సెక్యూరిటీ చెక్ కోసం కొత్త మిషన్లు**

న్యూఢిల్లీ,డిసెంబర్27(ప్రజామంటలు): విమానాశ్రయాల్లో భద్రత ఎంత కట్టుదిట్టంగా ఉంటుందో అందరికీ తెలుసు. ఏ చిన్న వస్తువునైనా చెక్ చేస్తారు. స్కాన్ చేసి బ్యాగ్‌లో అన్ని వస్తువులు పక్కాగా ఉంటేనే వాటిని ప్రయాణానికి అనుమతిస్తారు.

మిగతా... 2లో

## బలం లేకున్నా బరిలో...

- ఉత్కంఠంగా ఢిల్లీ మేయర్ ఎన్నిక
- బలం లేకున్నా బరిలోకి దిగిన బిజెపి
- 6న మేయర్ ఎన్నికపై సర్వత్రా ఆసక్తి

న్యూఢిల్లీ,డిసెంబర్27(ప్రజామంటలు): దేశ రాజధాని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక ఉత్కంఠగా మారుతోంది. ఆప్‌కు పూర్తి మెజార్టీ ఉన్నా బిజెపి రంగంలోకి దిగుతోంది. ఢిల్లీలో పాగా వేసేందుకు బిజెపి ఎత్తులు వేస్తున్నది. అధి కారంలోకి వచ్చేందుకు కావాల్సినంత సంఖ్యాబలం లేనప్పటికీ.. మేయర్ అభ్యర్థిని రంగంలోకి దింపింది.ఇప్పటికే ఓ స్వతంత్ర కౌన్సిలర్‌కు గాలం వేసిన బీజేపీ అధిష్ఠానం.. మరింత మందిని తమ వైపునకు తిప్పుకునేందుకు బేరసారాలకు సిద్ధమై నట్లుగా తెలుస్తున్నది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల తర్వాత మేయర్ ఎన్నికపై ఉత్కంఠ నెలకొన్నది. మేయర్ ఎన్నికను ఏకపక్షంగా గెలుస్తామన్న ఆప్ ఆశలపై నీళ్లు చల్లేందుకు కౌన్సిలర్ల వేటలో బీజేపీ పడింది. ఎంసీడీ మేయర్ పదవికి రేఖా గుప్తా పేరును బీజేపీ నిర్ణయించింది.



డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా కమల్ బాగ్రీ, స్టాండింగ్ కమిటీ అభ్యర్థిగా కమల్‌జిత్ సెహ్రావత్ పేర్లను బీజేపీ ప్రకటించింది. మేయర్ ఎన్నికలకు ముందు స్వతంత్ర కౌన్సిలర్ గజేంద్ర దారల్ సోమవారం బీజేపీలో చేరారు. ఆయన ముందా నుంచి కౌన్సిలర్‌గా గెలుపొం దారు. సోమవారం బీజేపీలో చేరిన స్వతంత్ర కౌన్సిలర్ గజేంద్ర దారాల్ కూడా బీజేపీ స్టాండింగ్ కమిటీ అభ్యర్థిగా ఉన్నారు. కాగా, మేయర్‌గా ఒబెరాయ్, డిప్యూటీ మేయర్‌గా ఆలే మహమ్మద్ ఇక్బాల్ పేర్లను ఆప్ ఇప్పటికే ఖరారు చేసింది.

మిగతా... 2లో

## తాగుబోతుల తెలంగాణగా మార్చారు..!

- మద్యం దుకాణాలుగా కిరాణా షాపులు
- సిద్దిపేట రైతు ధర్నాలో ఎమ్మెల్యే రఘునందన్

సిద్దిపేట,డిసెంబర్27(ప్రజామంటలు): రాష్ట్రాన్ని కోటి ఎకరాల మాగాణి చేస్తానన్న సీఎం కేసీఆర్ కోటి మంది తాగుబోతుల వీణగా మార్చారని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు విమర్శించారు. కిరాణ షాపుల్లో మద్యం దొరికే విధంగా రాష్ట్రాన్ని మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో 24 గంటల కరెంట్ వస్తుందా అని రఘునందన్ రావు ప్రశ్నించారు. జిల్లాలో జరిగే అక్రమాలపై సీఎం కేసీఆర్ దృష్టి పెట్టాలన్నారు. సిద్దిపేట



కలెక్టరేట్ వద్ద రైతుల సమస్యలపై బీజేపీ అధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు. రైతుల కష్టాలు దృష్టిలో పెట్టుకొని ధర్నా

మిగతా... 2లో


## ప్రజానాడి




## సెస్ ఛైర్మన్‌గా చిక్కాల రామారావు

**వైస్ ఛైర్మన్‌గా దేవరకొండ తిరుపతి**

రాజన్న సిరిసిల్ల,డిసెంబర్27: సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సొసైటీ సెస్ చైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి చిక్కాల రామారావు



(తంగళ్లపల్లి), వైస్ చైర్మన్‌గా దేవరకొండ తిరుపతి(కోనరావుపేట) ఎన్నిక య్యారు. ఈ మేరకు సెస్ ఎన్నికల అధికారి బీ మమత ప్రకటించారు. సోమవారం వెల్లడైన సెస్ ఎన్నికల ఫలితాల్లో 15 స్థానాల్లోనూ బీఆర్ఎస్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఒక్క స్థానాన్ని కూడా భారతీయ జనతా పార్టీ గెలుచుకోలేక పోయింది. చిక్కాల రామారావు 1963, మార్చి 5వ తేదీన తంగళ్లపల్లి మండలం కట్కూర్‌లో జన్మించారు. 1995లో కట్కూర్ సింగిల్ విండో చైర్మన్‌గా ఎన్నికయ్యారు. 2007లో సిరిసిల్ల రూరల్ సెస్ డైరెక్టర్‌గా ఎన్నిక.. ఆ తర్వాత చైర్మన్ గా ఎన్నికై నాలుగేండ్లు పనిచేశారు. 2022లో తంగళ్లపల్లి సెస్ డైరెక్టర్‌గా ఎన్నిక.. రెండో సారి సెస్ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2018 లో వెలమ సంక్షేమ మండలి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. 2021లో రెండో సారి వెలమ సంక్షేమ మండలి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2001 నుంచి కేసీఆర్ వెంటే ఉన్నారు.మంత్రి కేటీఆర్ సిరిసిల్లకు రావడంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యమంలో ముందుంటూ, పార్టీకి వెన్నంటి

మిగతా... 2లో



## సుగంధ ద్రవ్యాల బోర్డు సభ్యునిగా ధర్మపురి

**రైతులకు అండగా నిలుస్తానన్న ఎంపి**

హైదరాబాద్,డిసెంబర్27(ప్రజామంటలు): గత 35 ఏళ్లలోనూ రానటువంటి బడ్జెట్ రూ.30 కోట్లను మూడేళ్లకే తాము తెచ్చుకున్నామని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ వెల్లడించారు. మోడీ ప్రభుత్వం నిజామాబాద్ కేంద్రంగా 'రీజినల్ ఆఫీస్ కం ఎక్స్టెన్షన్ సెంటర్' మంజూరు చేసిందని, దాని ద్వారా బోర్డు రూ. 30 కోట్ల బ్జడెట్ ను 2022-2025 మధ్య మూడేళ్ల కాలానికి ఆమోదించిందన్నారు. అందులో నుంచి ఇప్పటికే 9 కోట్ల రూపాయల

మిగతా... 2లో

## హైకోర్టు తీర్పు కెసిఆర్‌కు చెంపపెట్టు

- కేసీఆర్ ఫాంహౌస్ సినిమా అట్టర్ ఫ్లాప్
- తెలంగాణ పరువును అభాసుపాలు చేశారు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్27(ప్రజామంటలు): సీఎం కేసీఆర్ ఫాంహౌస్ పేరుతో తీసిన సినిమా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.



తెలంగాణ పరువును దేశంలో అభాసుపాలు చేశారని మండిపడ్డారు. అబద్దాలు, గారడీ చేయడం కేసీఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య అని

మిగతా... 2లో





## లింగవివక్ష లేకుండా

# పిల్లలను తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి)

వాల్యూ ఎడ్యుకేషన్‌ను అందించాలని ద్రౌపది ముర్ము సూచించారు. విద్యార్థులు సమాజంలో జరుగుతున్న పరిస్థితులను బేరీజు వేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. వందల, వేల కోట్లు ఉన్న ఏమి లాభం లేదని... తినేది రెండు చపాతీలు, 6 గజాల స్థలం లోనే పడుకుంటారన్న ఆమె.. మనిషికి ఆత్మ సంతృప్తి ముఖ్య మన్నారు. మన సంస్కృతి మనకు గర్వకారణమన్నారు. మన మూలాలు మర్చి పోవద్దని కాపాడుకోవాలన్నారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. మనిషికి మనిషికి మధ్య ఆరోగ్య కరమైన పోటీ ఉండాలని ద్రౌపది ముర్ము అభిప్రాయపడ్డారు. కేశవ్ మెమోరియల్ విద్యాసంస్థల సేవలు ప్రశంసనీయమని గవర్నర్ తమిళి సై అన్నారు. విద్యార్థులు దేశం కోసం పనిచేయాలని ఆమె చెప్పారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకోవాలని అన్నారు. తాము చదువుకున్న రోజుల్లో రాష్ట్రపతి ఎవరన్నది పుస్తకాల్లో చదివి తెలుసుకునే వాళ్లమని.. ఇప్పుడు మీరంతా రాష్ట్రపతిని దగ్గరగా చూస్తున్నారని అన్నారు. సెక్యూరిటీని కూడా పక్కన పెట్టి.. గిరిజనుల దగ్గరకు వెళ్లి వారి గురించి తెలుసు కున్న రాష్ట్రపతి ముర్ము అందరికీ ఆదర్శనీయమని గవర్నర్ తమిళిసై ప్రశంసించారు. కేశవ్ మెమోరియల్ ఇన్ స్టిట్యూట్ లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి గవర్నర్ తమిళిసై పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆమె పలు సూచనలు చేశారు. పెద్దలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సూచించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే కుగ్రామం నుంచి వచ్చిన ద్రౌపది ముర్ము రాష్ట్రపతి అయ్యారని అన్నారు. పటేల్ తీసుకున్న నిర్ణయం వల్ల స్వాతంత్ర్యం వచ్చిందన్న ఆయన.. విశ్వగురు స్థానంలోకి వెళ్లేలా విద్యార్థుల ఆలోచనలు ఉండాలని చెప్పారు. 2047కల్లా దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని.. దేశాభివృద్ధిలో ప్రజలంతా భాగస్వామం కావాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

నారాయణగూడలోని కేశవ్ మెయోరియల్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటనతో గట్టి బందోబసతు ఏర్పాటు చేశారు. సోమవారం హైదరబాద్ విడిదికి వచ్చిన ముర్ము ఈ కర్యాక్రమంలో పాల్గొన్నారు. ఇక్కడికిరాగేనే ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు.

# దేశవ్యాప్తంగా అప్రమత్తం



(మొదటి పేజీ తరువాయి)

ఆయుష్ డాక్టర్లు, ఫ్రంట్‌లైన్ వర్కర్ల లభ్యత.. అలాగే అంబులెన్సు, పరీక్షా పరికరాలు, అవసరమైన మందులు తదితర అంశాలపై సమీక్షిస్తున్నారు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ఆరోగ్య మంత్రులు ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలు, ఐసోలేషన్ పడకల సామర్థ్యం, ఐసీయూ, వెంటిలేటర్ పడకల లభ్యతను సమీక్షిస్తున్నారు. అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందిపై దృష్టి సారించారు. చైనా, జపాన్ సహా వివిధ ప్రపంచదేశాల్లో కరోనా వైరస్ విజృంభిస్తుం డటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను అలర్ట్ చేసింది. దీంతో ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు వీలుగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా కేసులు పెరుగు తున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలలో నిర్ధారణ పరీక్షలు ప్రారంభమయ్యాయి. కొన్ని రాష్ట్రాలు మాస్కులను తప్పనిసరి చేశాయి. ఢిల్లీలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సూక్ మాండవీయ మాక్ డ్రిల్‌ను పర్యవేక్షించారు. నగరంలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లో మంత్రి మాండవీయ పరిశీలించారు. ఇలాంటి డ్రిల్ చేపట్టడం వల్ల మనం ఎంత వరకు సంసిద్ధంగా ఉన్నామో తెలుస్తుందని, ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిచేసుకునే వీలవుతుందని మంత్రి మాండవీయ తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీ హాస్పిటల్‌లోనూ ఇవాళ కోవిడ్ మాక్ డ్రిల్ నిర్వహించారు. కోవిడ్ పేషెంట్లు పెరిగితే అప్పుడు ఎలాంటి చికిత్సను అందించా లో హాస్పిటల్ సిబ్బంది సిద్ధం చేశారు. ఎంత వరకు సంసిద్ధంగా ఉన్నామో పరిశీలన చేసుకుంటున్నామని గాంధీ ఆస్పత్రి అధికారులు తెలిపారు. డ్రిల్‌లో భాగంగా కీలకమైన ఆరోగ్య సౌకర్యాల గురించి పరిశీలించ నున్నారు. ఐసోలేషన్ బెడ్స్ ఎన్ని ఉన్నాయి, ఆక్సిజన్ సపోర్ట్ బెడ్స్, ఐసీయూ బెడ్స్, వెంటిలేటర్ సపో÷-ట్గ÷డ్ బెడ్స్ ఎన్ని ఉన్నాయో తెలుసుకోనున్నారు.

## ధరణి సమస్యలను వెంటనే

# పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కల సమయంలో రైతులకు ఇచ్చిన రుణమాఫీని వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి కారణంగా రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ ఎంజీఎం సెంటర్ లో బీజేపీ నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హనుమకొండ కాళోజీ సర్కిల్ లోనూ బీజేపీ నాయకులు 'రైతు ధర్నా' చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, బీజేపీ అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి, జిల్లా ఇన్ చార్జ్ మురళీధర్ గౌడ్, పలువురు నేతలు, రైతులు పాల్గొన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్ ఎదుట బీజేపీ నాయకులు 'రైతు ధర్నా' పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు నరహరి వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బీజేపీ నాయకులు 'రైతు ధర్నా' కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు కృష్ణారెడ్డితో పాటు ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని ఆరోపిస్తూ..జగిత్యాల కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సిద్దిపేట కలెక్టరేట్ వద్ద బీజేపీ నాయకులు రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. రైతు రుణమాఫీ చేయాలని, ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. మెదక్ కలెక్టరేట్ ఎదుట బీజేపీ రైతు ధర్నా చేపట్టింది. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ప్రశ్నించారు. ధరణి అంటేనే దగా అని ఆరోపించారు. ఎరువుల కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందన్నారు. ఒక ఎకరాకు రూ.20 నుంచి 30 వేల వరకూ సబ్సిడీ ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా ఎరువులను ఇస్తానని హామీ ఇచ్చి ఎందుకు ఇవ్వడం లేదన్నారు. రాబోయే రోజుల్లోనూ రైతుల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల పాటు కరెంట్ ఎక్కడ ఇస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

గత ఎనిమిదేళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని బీజేపీ జిల్లా ఇన్ చార్జ్ మల్లారెడ్డి చెప్పారు. ధరణితో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలన్నారు. యంత్ర లక్ష్మీ పథకం అమలు చేయడం లేదన్నారు.

తాము రైతుల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి.. పంజాబ్ రైతులను ఆదుకోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. రైతులు, యువకులు,ఉద్యోగుల హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని చెప్పారు. కొమరం భీం జిల్లా ఆసిఫాబాద్ లో కలెక్టరేట్, నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ముందు బీజేపీ ధర్నా చేపట్టింది. రాష్ట్రంలోని రైతుల సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఇటు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనూ బీజేపీ ర్యాలీ చేపట్టింది. ఆ తర్వాత కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించింది.

## బలం లేకున్నా బరిలో...

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ మేయర్ పదవిని కైవసం చేసుకోవడం కోసం స్వతంత్ర అభ్యర్థికి బీజేపీ మద్దతు ఇస్తున్నట్లు తమకు సమాచారం ఉన్నదని రెండ్రోజుల క్రితం ఆప్ సీనియర్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా పేర్కొన్నారు. మేయర్ అభ్యర్థిని రంగంలో దింపేందుకు బీజేపీ భయపడుతున్నదని ఆయన ఎద్దేవా చేశారు. దమ్ముంటే మేయర్ పదవికి సొంత అభ్యర్థిని నిలబెట్టాలని ఆయన సవాల్ చేశారు. ఎంసీడీ మేయర్ ఎన్నిక జనవరి 6న జరగనున్నది. 250 స్థానాలకు జరిగిన ఎంసీడీ ఎన్నికల్లో ఆప్ స్పష్టమైన మెజారిటీ సాధించింది. ఆప్ కు 134 సీట్లు రాగా, బీజేపీ అభ్యర్థులు 104 స్థానాల్లో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థులు 9 మంది విజయం సాధించారు. 15 ఏండ్ల పాటు ఎంసీడీని పాలించిన బీజేపీ.. ఇటీవలి ఎన్నికల్లో ఆప్ చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నది.

## ఎయిర్‌పోర్టుల్లో 3డి స్కానర్

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఇది ఎంతో ప్రయాసతో కూడిన వ్యవహారం. ఈ క్రమంలో ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ చెక్ కోసం బీసీఏఎస్ బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ 3డీ స్కానర్స్ టెక్నాలజీని కొత్తగా అందుబాటులోకి తెచ్చింది. దీనివల్ల ప్రయాణి కుల సమయం ఆదా అవడంతో పాటు సిబ్బందికి పని సులువవుతుంది. కొత్త టెక్నాలజీ రాకతో ఇకపై బ్యాగ్స్ నుంచి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసి సిబ్బందికి చూపించాల్సిన అవసరం ఉండదు. కంప్యూటర్ టోమోగ్రఫీ టెక్నాలజీ ద్వారా ఈ పక్రియ పూర్తవుతుంది. సెన్సర్లు బ్యాగ్‌లోని వస్తువులను 3డీ ఇమేజ్ లో చూపిస్తాయి. దీంతో బ్యాగ్‌లో ఏముందో ఈజీగా కనిపెట్టొచ్చు. ఇటీవల ఎయిర్ పోర్టుల్లో రద్దీ పెరగడంతో చెకిన్ ఆలస్యమవుతోంది. దీనిపై ఫిర్యాదులు ఎక్కువవుతుండటంతో బీసీఏఎస్ కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చింది.

## సెస్ ఛైర్మన్‌గా చిక్కాల రామారావు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. మంత్రి కేటీఆర్‌కు విధేయుడిగా ఉన్నారు. వైస్ ఛైర్మన్ దేవర కొండ తిరుపతి కోనరావుపేట గ్రామంలో జన్మించారు. 2003లో పార్టీ మండల యూత్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2014లో వార్డు మెంబర్‌గా సేవలందించారు. 2015, జనవరి నుంచి 2016 జనవరి వరకు సెస్ డైరెక్టర్ నామినేటెడ్ పదవిలో కొనసాగారు. 2016లో సెస్ డైరెక్టర్‌గా మొదటిసారి ఎన్నికయ్యారు. 2022లో ఒక నెల రోజుల పాటు సెస్ డైరెక్టర్ నామినేటెడ్ పోస్టులో ఉన్నారు. సెస్ డైరెక్టర్‌గా మరోసారి ఎన్నికై, వైస్ చైర్మన్‌గా పదవి దక్కించుకున్నారు.

## సుగంధ ద్రవ్యాల బోర్డు సభ్యునిగా ధర్మపురి

(మొదటి పేజీ తరువాయి)

నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. సుగంధ ద్రవ్యాల బోర్డు సభ్యులుగా లోక్‌సభ ఎంపీలు ధర్మపురి అరవింద్, బాలశౌరి వల్లభనేని ఎన్నికైనట్లు పార్లమెంట్ బులెటిన్‌ను విడుదల చేసింది. బోర్డు సభ్యునిగా ఎన్నికవ్వడం పట్ల ఎంపీ అరవింద్ స్పందిస్తూ... నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని పసుపు రైతులకు మరింత సేవచేసే అవకాశం లభించిందన్నారు. పసుపు, మిర్చి రైతుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా మరింతగా కృషి చేస్తానని పేర్కొన్నారు. బోర్డు సభ్యునిగా తన ఎన్నికకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## హైకోర్టు తీర్పు కెసిఆర్‌కు చెంపపెట్టు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. ఫాంహౌస్ కేసులో కోర్టు తీర్పు కేసీఆర్‌కు చెంపపెట్టు లాంటిదన్న కిషన్ రెడ్డి.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫోన్ల డేటాను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. ఫాంహౌస్ ఘటన అనంతరం నలుగురు ఎమ్మెల్యేలను ప్రగతి భవన్ లో ఎందుకు బంధించారని నిలదీశారు. దీనికి సంబంధించి ఎందుకు వివరణ ఇవ్వండ లేదన్నారు.బురదలో నుంచే కమలం పువ్వు వికసిస్తుందని.. కానీ కమలానికి ఎలాంటి బురద



అంటదని కిషన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని చెప్పారు. పార్టీ ఫిరాయింపుల గురించి కేసీఆర్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఫాం హౌస్ కేసులో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్న కిషన్ రెడ్డి న్యాయస్థానాలపై తమకు పూర్తిగా నమ్మకం ఉందని స్పష్టం చేశారు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ కొత్త డ్రామాలకు తెరలేపాడని కిషన్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదని.. ఫాంహౌస్ పేరుతో కుట్రలకు తెరలేపారని మండిపడ్డారు. కోర్టులు మొట్టికాయలు వేసినా కేసీఆర్ సర్కార్ తీరులో మార్పు రావడం లేదన్నారు. ఇతర పార్టీలపై బురద జల్లడం బీఆర్ఎస్ కు అలవాటేనని మండిపడ్డారు. . సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే ఫామ్‌హౌస్ డ్రామా, పోలీసు విభాగానికి ఎలాంటి ఆధారాలు లేని కేసులో ప్రభుత్వం సిట్ వేసి ప్రజలను మభ్యపెట్టాలనుకుందని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు మొట్టికాయలు వేసినా ప్రభుత్వంలో చలనం లేదని, పాలనను సీఎం కేసీఆర్ గాలికొదిలేశారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు.

# నేటి నుంచి రైతుబంధు నగదు జమ

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ సర్కార్ చేసిన సాయాన్ని మీరంతా గుర్తుపెట్టుకోవాలి. ఢిల్లీలో బీజేపీ పార్టీ ఉన్నది. ఏం ఇచ్చింది. ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టిన్రు. బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులను అర్ధాంతరంగా తీసేసిన్రు. అన్నిటినీ ప్రయివేట్ పరం చేస్తున్నరని మండిపడ్డారు. 'సంగారెడ్డిలో ఉన్న ఓడీఎఫ్ ఫ్యాక్టరీ భూముల్ని కేంద్రం అమ్ముతుంది. ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టేది బీజేపీ అయితే ఉద్యోగాలు ఇచ్చేది బీఆర్ఎస్ పార్టీ అన్నారు. పన్నులు పెంచేది బీజేపీ అయితే.. పనులు చేసుడు బీఆర్ఎస్ పార్టీ పని' అని అన్నారు. ఃూష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్లు భారీగా పెరిగాయని మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. వైద్య సీట్లలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానానికి చేరిందని, రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్లకు కటాఫ్ మార్కులు భారీగా తగ్గాయని తెలిపారు. 8.78లక్షల నీట్ ర్యాంకుకు రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీటు వస్తుందని అన్నారు. కొత్తగా 8 వైద్య కళాశాలలతో మరో 1,150 సీట్లు అందుబాటులోకి వచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. బి-కేటగిరీలో 80శాతం స్థానిక రిజర్వేషన్లతో ప్రయోజనం ఉంటుందని, రిజర్వేషన్లు పెరగడంతో ఎస్టీ విద్యార్థులకు అవకాశాలు మెరుగయ్యాయని అన్నారు. జనాభా ప్రాతిపదికన ఎంబీబీఎస్ సీట్లలో తెలంగాణకు తెలిస్థానం, వైద్య విద్య పీజీ సీట్లలో తెలంగాణ రెండో





స్థానంలో ఉందని మంత్రి వివరించారు. దిగ్వాల్‌లో డబుల్ ఇళ్లను ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని గేటెడ్ కమ్యూనిటీలా డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఇలాంటి ఇండ్లను చూశారా అంటూ మంత్రి ప్రశ్నించారు. అప్పట్లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రావాలంటే లంచాలు ఇవ్వాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని స్పష్టం చేశారు. త్వరలోనే స్థలాలున్న వారికి ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. రూ.5.60కోట్ల వ్యయంతో కోహిర్‌లో 88 డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించినట్లు మంత్రి చెప్పారు. రూ.150 కోట్లతో జహీరాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.

మాజీ మంత్రి గీతారెడ్డి హయాంలోనే తాగేందుకు నీళ్లు కూడా లేని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి ఆపరేషన్లలో సంగారెడ్డి జిల్లా టాప్‌లో నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యలో తెలంగాణలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా తెలంగాణలో ఉన్నన్ని పథకాలు ఎక్కడా లేవని స్పష్టం చేశారు. కోహీర్‌లో రూ.50కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే డయాలసిస్ ఏర్పాటు చేయనున్నట్లు వివరిం చారు. త్వరలో సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను ప్రారంభించి గోదావరి జలాలను గోదావరికి తీసుకుని వస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తెంగాణ భూముల రేట్లు పెరగడానికి కారణం ఇక్కడ జరుగుతున్న అభివృద్ధే కారణమని,అన్నివర్గాల ప్రభుత్వం..మన కేసీఆర్ ప్రభుత్వమని పేర్కొన్నారు. అలాగే సంగమేశ్వర, బసవేశ్వర సాగునీరు ప్రాజెక్టులను త్వరలోనే ప్రారంభించి.. గోదావరి జలాలను జహీరాబాద్‌కు తీసుకొస్తా మని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధే వల్లే భూముల రేట్లు భారీగా పెరిగాయని చెప్పారు. కేసీఆర్ సర్కార్.. అన్ని వర్గాలదని అన్నారు.కాంగ్రెస్ సీనియర్ నేత గీతారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో తాగడానికి నీళ్లు కూడా లేని పరిస్థితి నియోజకవర్గంలో నెలకొందన్నారు. సర్కారు దవాఖానాల్లో నిర్వహిస్తున్న ప్రసూతి ఆపరేషన్లలో సంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని మంత్రి హరీష్ రావు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. బుధవారం నుండి రైతుబంధు డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాల్లో వేసి, వారికి అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఆశ, ఏఎన్ఎంలతో కాసేపు మాట్లాడారు. గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో 86 శాతం ప్రసవాలు జరుగుతున్నాయని ఏఎన్ఎం, ఆశా వర్కర్లను అభినందించారు. కేంద్ర ప్రభుత్వం వల్లే ఆశ, ఏఎన్ఎంలపై పని భారం పడుతోందని మంత్రి హరీష్ రావు అన్నారు.

## తాగుబోతుల తెలంగాణగా మార్చారు..!

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నా మని రఘునందన్ చెప్పారు. 8 ఏళ్ల టీఆర్ఎస్ పాలనలో 8వేల మంది రైతులు చనిపోయారని చెప్పారు. దళితలకు గతంలో ఇచ్చిన భూములను బలవంతగా లాక్కొని కలెక్టరేట్‌లు, ఇతర భవనాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉందని రఘునందన్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ధరణిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి నియోజకవర్గ అభివృద్ధి గురించి తెలియదు కానీ పబ్‌ల గురించి మాత్రం తెలుసన్నారు. ప్రభాకర్ రెడ్డి మరోసారి గెలవడని చెప్పారు. బీఆర్ఎస్ తాటాకు చప్పుళ్లకు భయపడమని ఎమ్మెల్యే చెప్పారు.

## యూఎస్ విద్యార్థి వీసాలు మరింత సరళం

(మొదటి పేజీ తరువాయి)

వీసా ఇంటర్వ్యూలో ఒకసారి ఫెయిల్ అయిన స్టూడెంట్స్‌కు మరోసారి హాజరయ్యే అవకాశం కల్పించాలని జో బైడెన్ సర్కార్ నిర్ణయించింది. ఫాల్ సీజన్‌కు సంబంధించి దేశ రాజధాని ఢిల్లీలోని ఎంబసీ కార్యాలయంతో పాటు ముంబై, కోల్‌కతా, హైదరాబాద్, చెన్నై కాన్సులేట్ కార్యాలయాల్లో విద్యార్థి వీసా ఎఫ్-1 దరఖాస్తుల ప్రాసెస్ చివరి అంకానికి చేరింది. ఈ వారాంతంలోగా ఈ పక్రియ కంప్లీట్ అయ్యే అవకాశం ఉందని సంబంధిత అధికారులు తెలిపారు. దాంతో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్వ్యూ పక్రియ ముగిసేలోపు ఒకదఫా విఫలమైన విద్యార్థులకు రెండోసారి హాజరయ్యే వీలు కల్పించాలని యూఎస్ నిర్ణయించింది. ఇదిలాఉంటే.. గతేడాది నుంచి ఒక సీజన్‌లో ఒక దఫా మాత్రమే ఇంటర్వ్యూ స్లాట్ పొందేలా సాఫ్ట్‌వేర్‌లో అమెరికా ప్రభుత్వం మార్పులు చేసిన విషయం తెలిసిందే. దీంతో ప్రత్యేకంగా స్లాట్స్ విడుదల చేస్తే తప్ప రెండోదఫా ఇంటర్వ్యూకు హాజరయ్యే అవకాశం లేకుండా పోయింది. అయితే, ఈ విద్యా సంవత్సరంలో ఒక దఫా వీసా ఇంటర్వ్యూకు హాజరై విఫలమైన వారికి మరో అవకాశం కల్పిస్తామని యూఎస్ ఎంబసీ సీజన్ మొదలు కావడానికి ముందే ప్రకటించింది. అన్నట్టుగానే ఇప్పుడు దీనిపై కీలక ప్రకటన చేసింది. వచ్చే నెల వీసా స్లాట్లు రానున్నాయి. ఇది నిజంగా భారతీయ విద్యార్థులకు తీపి కబురు అనే చెప్పాలి. దీనిలో భాగంగా వచ్చే నెలలో వీసా ఇంటర్వ్యూ తేదీ స్లాట్లు విడుదల చేయాలని అగ్రరాజ్యం తాజాగా నిర్ణయం తీసుకుంది. మన దగ్గర ఉన్న ముంబై, కోల్‌కతా, హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ కార్యాల యాల్లో ఈ సదుపాయం ఉంటుంది. ఇప్పటికైతే కచ్చితమైన తారీఖులు ఖరారు కానప్పటికీ వచ్చే నెల తొలివారంలో వీసా స్లాట్లు రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని యూఎస్ ఎంబసీ కార్యాలయం పేర్కొంది.





వచ్చే సోమవారం 02 -01-2023 ముక్కోటి ఏకాదశి ఉత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఛైర్మన్, కలెక్టర్, ఎస్.పి. శాసనమండలి సభ్యులు జీవన్ రెడ్డి, రమణ, అడిషనల్ కలెక్టర్ లకు ఉత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానిస్తూ దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, రెనవేషన్ కమిటి సభ్యులు ఇందారపు రామయ్య అందజేయడమైనది.

### నిరుపేద మహిళలకు బిజెపి మహిళ మోర్చా వారిచే

## చేతివృత్తులపై అవగాహన

**గుంతకల్ డిసెంబర్ 27 (ప్రజామంటలు):** గుంతకల్ పట్టణం కటిక వీధి, బసప్ప వీధి, అంపయ్య కాలనీలో ఉన్న నిరుపేదలై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 30 మంది





మహిళలకు బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వనగొంది విజయలక్ష్మి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ కలిసి వారికి చేతివృత్తుల పైన అవగాహన కల్పించి, వారికి శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించడం జరిగింది. మహిళలు సంతోషించి కృతజ్ఞతలు తెలియజేసారు.

## చంద్రకాంత్ పుస్తకావిష్కరణ

**మెదక్ డిసెంబర్ 27 (ప్రజామంటలు):** మెదక్ జిల్లా రామాయ పేట మండలం రాయిలాపూర్ పాఠశాలకు చెందిన బాల కథా రచయిత, తెలుగు ఉపాధ్యాయులు



యాడవరం చంద్రకాంత్ గౌడ్ వ్రాసిన బాలల కథల పుస్తకం "చంద్రుడు చెప్పిన కథలు". పిల్లల కోసం రాసిన చక్కటి నీతి కథలు విద్యార్థులను సన్మార్గంలో పెట్టడానికి దోహదం చేస్తాయని ప్రధానోపాధ్యాయులు మహేష్ అభినందించారు. ఈ సందర్భంగా కథల పుస్తకాన్ని పరిచయం చేస్తూఇలాంటి మరెన్నో రచనలు రావాలని ఉపాధ్యాయులు సంజీవ్, వెంకట్రా%శీ% రెడ్డి, సురేందర్, సత్య నారాయణ, సౌజన్య ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎస్ఎంసి చైర్మన్, ఎంపిటిసి పాల్గొన్నారు.



జనగామ జిల్లా కేంద్రంలో వినికిడి లోపం ఉన్నవారికి సదరం క్యాంపు. 40 మంది స్లాట్ బుక్ చేసుకుంటే 35 మంది హాజరు. పాల్గొన్న డాక్టర్ సుగుణాకర్ రాజు, డాక్టర్ మహేష్.

# భయం వీడండి... అప్రమత్తంగా ఉండండి...

### ఆక్సిజన్, వైద్య సిబ్బంది కొరత లేదు

### డీఎంఈ డా. కె. రమేశ్ రెడ్డి

### గాంధీ ఆసుపత్రిలో కోవిడ్ మాక్ డ్రిల్

**సికింద్రాబాద్ డిసెంబర్ 27 ( ప్రజామంటలు):** కొత్త కరోనా వైరస్ వేరియంట్లతో మనకు వచ్చే ముప్పు ఏమీ లేదని, వ్యాక్సినేషన్ పూర్తి స్థాయిలో విజయవంతంగా నిర్వహించడంతో దాదాపుగా ప్రతి ఒక్కరిలో ఇమ్యూనిటీ పవర్ పెరిగిన నేపధ్యంలో ఫోర్త్ వేవ్ ఒమిక్రాన్ బీఎఫ్ -7 పట్ల భయపడనవసరం లేదని, కాని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని డీఎంఈ డా.కె.రమేశ్ రెడ్డి అన్నారు. కేంద్రం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహించిన కోవిడ్ మాక్ డ్రిల్ ను గాంధీ ఆసుపత్రిలో నిర్వహించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చైనాలో నిత్యం లక్షల్లో నమోదు అవుతున్న కొత్త వేరియంట్ కేసులతో అప్రమత్తమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోవిడ్ ముందస్తు చర్యలు తీసుకుంటున్నాయని అన్నారు. స్టేట్ లో తిరిగి ఆర్టీపీసీఆర్ ల్యాబ్స్ ను పునరుద్దరించామని, కోవిడ్ టెస్టులకు కావాల్సిన రీఏజెంట్స్ను సిద్దంగా ఉంచామన్నారు. ప్రతి ఒక్కరు మాస్కులు ధరించాలని, చేతులు శానిటైజ్ చేసుకోవాలని, గుంపులుగా ఉండవద్దన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లా, ఏరియా, డివిజన్ ఆసుపత్రుల్లో కోవిడ్ మాక్ డ్రిల్ నిర్వహించారని, ఆసుపత్రుల్లో ఐసీయూ, ఆక్సిజన్ బెడ్స్, ఎమర్జెన్సీ వార్డు, ట్రయాజ్ నిర్వహణ, ఆక్సిజన్ ప్లాంట్ల పనితీరు, వైద్య సిబ్బంది సంఖ్య ఇలా అన్ని వివరాలతో కూడిన సమగ్ర నివేదిక ఆయా జిల్లాల వైద్య అధికారులకు సమర్పించారని, సదరు నివేదికలను అక్కడి నుంచి వారు కేంద్రం సూచించిన నిబంధనల ప్రకారం వారు కోవిడ్ పోర్టల్ లో అప్ డేట్ చేస్తారని చెప్పారు. కోవిడ్ ఏర్పాట్లల్లో ఏవేని లోటు పాట్లు ఉంటే, పూర్తి స్థాయిలో సమకూర్చుకుంటామన్నారు. ఈ మాక్ డ్రిల్ నివేదికలను స్టడీ చేసి, దేశంలో భవిష్యత్లో ఫోర్త్ వేవ్ వస్తే, ఎదుర్కొనేందుకు చేయాల్సిన ఏర్పాట్ల గురించి కేంద్ర ప్రభుత్వం ఒక్క ప్రణాళిక ఏర్పాటు చేయడానికి సులువు అవుతుందన్నారు. రాష్ట్రంలో 28 వేల ఆక్సిజన్ బెడ్స్, 1800 వెంటిలేటర్లు, పూర్తి స్థాయిలో మెడికల్ ఎక్విప్ మెంట్, డ్రగ్స్ సరిపోయేంత ఉన్నాయన్నారు. మాక్ డ్రిల్ లో భాగంగా డీఎంఈ డా. కె. రమేశ్ రెడ్డి, గాంధీ సూపరింటెండెంట్ డా. రాజారావు, ఆర్ఎంఓ-1 డా. జయకృష్ణ , వైద్యులు గాంధీ ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ బ్లాక్, ఓపీ, ట్రయాజ్ ఏరియా, ఆక్సిజన్ ప్లాంట్లు, ఆక్సిజన్ లిక్విడ్ సిలండర్ల ఏరియాలను సందర్శించి వివరాలను



నమోదు చేశారు.

**గాంధీలో మొత్తం 1890 బెడ్స్:రాజారావు**

గాంధీ ఆసుపత్రిలో మొత్తం 1890 బెడ్స్ ఉండగా, ఇందులో 650 ఐసీయూ బెడ్స్, 600 ఆక్సిజన్ బెడ్స్, మిగితావి సాధారణ బెడ్స్ఉన్నాయని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాజారావు తెలిపారు. అలాగే 530 వెంటిలేటర్స్ ఉండగా ఇందులో 518 వర్కింగ్ కండిషన్ లో ఉన్నాయని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో మొత్తం 46 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన 3 లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంకులున్నాయని, 300 బల్క్ ఆక్సిజన్ సిలండర్లు సిద్దంగా ఉన్నాయన్నారు. అలాగే ఆక్సిజన్ ఉత్పత్తి చేసే పీఎం కేర్ ఆక్సిజన్ ప్లాంట్ తో పాటు వివిధ కార్పోరేట్ కంపెనీలు సీఎస్ఆర్ కింద ఏర్పాటు చేసిన మరో 5 ఆక్సిజన్ ప్లాంట్లు రెడీగా ఉన్నాయన్నారు. ఒక కోవిడ్ పేషంట్కు నిమిషానికి 100 లీటర్ల ఆక్సిజన్ అవసరం పడుతుందని, ఈ లెక్కన గాంధీకి ప్రతి రోజు 35 నుంచి 45 టన్నుల ఆక్సిజన్ అవసరం ఉంటుందన్నారు.

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఎల్కతుర్తి డిసెంబర్ 27 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ వద్ద లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్



డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పేదింటి ఆడబిడ్డలకు గొప్పవరం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ముఖ్యమంత్రి పేదల పక్షపాతి అని అన్నారు కళ్యాణ లక్ష్మి 56 చెక్కులు 56 లక్షల 6,496 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, 1,34,500 లబ్ధిదారులకు పంపిణీ చేశారు వైస్ ఎంపీపీ తంగడ నగేష్ అధ్యక్షతలో నిర్వహించగా ఈ కార్యక్రమం లో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లె మహేందర్ టిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గొడిశాల వినయ్ గౌడ్ సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ మండల ప్రధాన కార్యదర్శి



తిరుపతిరెడ్డి వొడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు ఎంపీడీవో తూర్పాటి సునీత, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు వివిధ సంఘాల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల మహేందర్. కంరోద్దీన్ రాజేశ్వరరావు. వీరస్వామి వేముల శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, సాతూరి చంద్రమౌళి, నాగేశ్వర్, కొమురయ్య, దేవేందర్ రావు, వెంకటేష్ యాదవ్, యూత్ నాయకులు రాజ్ కుమార్ స్వామి. లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దండేపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద బోధన

**ఎల్కతుర్తి డిసెంబర్ 27 (ప్రజామంటలు):** ఆసుపత్రి వరంగల్ వారి సహకారంతో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరము విజయవంతముగా జరిగినది కార్యక్రమము సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గోపాలపురం హనుమకొండ జిల్లా పక్షాన జరిగిన కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు నాగులగాం నరసయ్య అధ్యక్షతన ప్రారంభ కార్యక్రమం జరిగినది ముఖ్యఅతిథిగా బి. సబితా జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి మరియు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగన్మోహనా చారి, డాక్టర్ స్వరూప ధన్వంతరి ఆయుర్వేద పితామహునకు పూలమాలతో సత్కరించి ప్రాచీన ఆయుర్వేద వైద్యము సకల రోగాలకు మెరుగైన వైద్యము అందజేయునని ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించుటకు ఆయుర్వేదమే శరణ్యము కరోనా మహమ్మారి ఎదుర్కొనుటకు ఆయుర్వేదము మాత్రమే తగు నివారణ చూపించగలదు. ఆయుర్వేద వైద్యం అందించగలరు అని సకల జనులు ఆయుర్వేదమును అనుకరించుట



ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించగలరని తెలియజేసి ఉన్నారు వరంగల్ బస్టాండ్ లోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో వంద పడకల ఆసుపత్రిగా అన్ని రకాల రోగాలను నివారించుటకు వైద్యులు మందులు అందుబాటులో ఉన్నవని సద్వినియోగం చేసుకోవాలని దండేపల్లి వాసులకు వివరించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గోపాలపురం మెడికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమ నిర్వహణలో వర్ధిల్లి మలహల్ రావు పూర్తి బాధ్యత వహించి ఉన్నారు. తేరాల యుగంధర్ కజాంపురం దామోదర్ ఆయుర్వేద వైద్యశాల వైద్యులు ఫార్మాసిస్టులు పాల్గొని 350 మంది ప్రజలకు వైద్య సేవలు అందించి ఉన్నారు. గ్రామ పెద్దలు పుట్ట ప్రతాప్ వైద్య శిబిరము నిర్వహణకు సంపూర్ణ సహకారాలు అందించి విజయవంతమగుటకు కృషి చేసి ఉన్నారు. ఉదయం పది గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు అధిక సంఖ్యలో వయోవృద్ధులు మహిళలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసి ఉన్నారు.

జగిత్యాల అయ్యప్ప ఆలయంలో మండల పూజా కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ దంపతులు. స్వామి ఆశీస్సులు జగిత్యాల ప్రజల పై ఎల్లపుడు ఉండాలని, పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



### చేనేత, మరనేత సంస్థలపై

## సూచనలు పంపండి

### రాపోలు ఆనంద్ భాస్కర్ విజ్ఞప్తి

**హైదరాబాద్ డిసెంబర్ 27 (ప్రజామంటలు):** రానున్న కేంద్ర, రాష్ట్ర బడ్జెటు లలో వస్త్ర ఉత్పత్తి సమస్యలపై మన ఆలోచనలు, ప్రతిపాదనలు క్రోడీకరించి, కేంద్ర, రాష్ట్ర ఆర్థిక మంత్రులకు విజ్ఞాపనలు సమర్పించేందుకు, అంశాలవారీగా మీ సూచనలు, డిమాండ్లు మీకు తోచిన విధంగా పంపవలసినదిగా మాజీ రాజ్యసభ సాభ్యుడు, భారత్ రాష్ట్ర సమితి నాయకుడు రాపోలు ఆనంద్ భాస్కర్ ఒక ప్రకటనలో కోరారు. మొదట వస్త్ర ఉత్పాదక క్షేత్రాలలో పర్యటించి, వర్తక, కార్మిక సమూహాలనుంచి ఆలోచనలు విని, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తలంచాను. కాని, పర్యటించేందుకు నాకు ఇప్పుడు పరిస్థితులు అనుకూలించడం లేదని, స్థానిక నాయకులు, పరిశ్రమ శ్రేయోభిలాషులు అందరూ జనవరి 7వ తేదీలోగా సూచనలు, సమస్యల వివరాలను పంపాల్సిందిగా కోరారు. తదుపరి వాటినాన్నిటిని క్రోడీకరించి, కేంద్రానికి పంపి పరిశ్రమకు బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించాలని కోరనున్నారు.



## మన ఊరు మనబడి కార్యక్రమం

**సైదాపూర్ డిసెంబర్ 27 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని వేన్నేపల్లి గ్రామపంచాయతీ హై స్కూల్ నందు మన ఊరు మన బడి



కార్యక్రమంలో భాగంగా డైనింగ్ హాల్ నిర్మాణం ప్రారంభోత్సవం సర్పంచ్ కొండ గణేష్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సారపుట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో పద్మావతి హైస్కూల్ హెడ్మాస్టర్ బేగం, పంచాయతీ కార్యదర్శి తిరుమల, ఏఈ కృష్ణమూర్తి, సూపర్డెంట్ ప్రేమ సాగరం, వార్డు సభ్యులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## వంగర కారోబార్ అనారోగ్యంతో మృతి

**భీమదేవరపల్లి డిసెంబర్ 27 (ప్రజామంటలు):** వంగర కారోబార్ గా విధులు నిర్వహిస్తున్న విజయ్ అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. వంగర గ్రామంలో గజ్జల విజయ్ అలియాస్ పోచయ్య ఎమ్మార్పీస్ ఆవిర్భావం నుంచి దశాబ్దకాలం ఎస్సీ వర్గీకరణ సాధన కోసం పోరాటం చేసి తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా తన వంతు బాధ్యతను నిర్వహించాడు. తన కుటుంబం బతుకుదెరువు కోసం వంగర గ్రామ పంచాయతీలో కారోబార్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ మధ్యకాలంలో షుగర్ వచ్చి కిడ్నీలు ఫెయిల్ అయి వైద్య చికిత్సల కోసం హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతూ మంగళవారం



మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల కారోబార్ల రాష్ట్ర సంఘం నాయకులు పోచయ్య నివాళులర్పించారు. ఎమ్మార్పీ ఆధ్వర్యంలో విజయ్ అలియాస్ పోచయ్య కి ఘనంగా ఎమ్మార్పీఎస్ తరపున నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు వంగర గ్రామ మాజీ సర్పంచ్ కండే రమేష్, గజ్జల వెంకటస్వామి, గిన్నారపు సురేష్, కడారి తిరుపతి, గజ్జల రాజేష్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### నేడే బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్

## నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

**హుస్నాబాద్ డిసెంబర్ 27 (ప్రజామంటలు):** టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా అవతరించిన తరువాత హుస్నాబాద్ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం హుస్నాబాద్ లోని శుభం గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నేడు 28.12.2022 ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఎంఎల్ఏ వొడితల సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఏడు మండలాల నాయకులు కార్యకర్తలు హాజరవుతారని తెలిపారు.





జగిత్యాల పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో "అయ్యప్ప జాతర" సందర్భంగా స్వామికి విశేష పూజలు నిర్వహించి అనంతరం అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ముందు మహిషి బొమ్మను భారీ ఎత్తున ఏర్పాటు చేసి దహనం చేశారు.

# నేనెవ్వరినీ మోసం చేయలేదు

**ఇడి కార్యాలయం విచారణకు హాజరైన నౌహీరా షేక్**

**హైదరాబాద్,డిసెంబర్27(ప్రజామంటలు):** హీరా గ్రూప్‌లో పెట్టుబడులు పెట్టిన వారెవ్వరినీ మోసం చేయలేదని ఆ సంస్థ ఎండీ నౌహీరా షేక్ తెలిపారు. హీరా గోల్డ్ కుంభకోణంలో ప్రధాన నిందితురాలిగా ఉన్న ఆమె.. విచారణ కోసం మంగళవారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి వెళ్లారు. అనంతరం బయటికి వస్తూ మీడియాతో మాట్లాడారు. దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తున్నానని చెప్పారు. డిపాజిటర్లు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ' ప్రతి ఒక్కరి పెట్టుబడికి రెండింతలు చెల్లించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఇన్వెస్టర్ల డబ్బును న్యాయస్థానాల్లో ఇప్పటికే డీడీ రూపంలో డిపాజిట్ చేశాను. ఆస్తులు అమ్ముకునేందుకు సుప్రీం కోర్టులో తీర్పు అనుకూలంగా వచ్చింది. ఇప్పటి వరకు డిపాజిటర్లకు తిరిగి చెల్లించిన వివరాలను ఈడీకి సమర్పించాను. ఇకపైనా ఇన్వెస్టర్లతో కలిసి వ్యాపారం కొనసాగిస్తాను. రాజకీయ ఒత్తిళ్లతోనే నాపై అక్రమ కేసులు పెట్టారు. నేను రాజకీయ పార్టీని ప్రకటించిన మూడు రోజుల్లోనే అరెస్టు చేశారు.' అని నౌహీరా షేక్ అన్నారు. అరెస్టులకు భయపడబోనని చెప్పారు. హీరాగోల్డ్‌లో రూ.5వేల కోట్ల మేర మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై నౌహీరా షేక్‌ను ఈడీ విచారిస్తున్న సంగతి తెలిసిందే.

# బాలికా విద్యలో స్వర్ణయుగం

**తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం: కవిత**

**హైదరాబాద్,డిసెంబర్27(ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో బాలికల విద్యకు తెలంగాణ రాష్ట్రం స్వర్ణయుగంగా మారిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. పీజీలో 72శాతం, డిగ్రీలో 52శాతం, గురుకులాలు, కేజీబీవీల్లో 69 శాతం మంది బాలికలు చేరడం అభినందనీయమని అన్నారు. బీఈడీ ఫస్టియర్‌లో 81 శాతం బాలికల అడ్మిషన్లతో, ఉన్నత విద్యలో బాలికల ఎన్‌రోల్‌మెంట్ రేషియోలో జాతీయ సగటును మించి తెలంగాణ ఫలితాలను సాధిస్తున్నదని ఆమె వెల్లడించారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీల కేటాయింపులో తెలంగాణ పట్ల పూర్తి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నా, వైద్య విద్యలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. కొత్త విద్యాసంస్థల ఏర్పాటు,మౌలిక వసతుల కల్పనతో, ఉన్నత విద్యలో బాలికలు పెద్ద ఎత్తున చేరుతుండటం గర్వకారణమని ఆమె తెలిపారు.

# ప్రభుత్వ తీరుపై సర్పంచ్‌ల ఆగ్రహం

**వాంకిడి మండల సర్పంచ్‌ల మూకుమ్మడి రాజీనామా**

**ఆదిలాబాద్,డిసెంబర్27(ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం తీరుపై సర్పంచులు తిరగబడుతున్నరు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇచ్చిన నిధులను దొడ్డిదారిన మళ్లించడంతో బీఆర్ఎస్ సర్పంచులు రాజీనామాలకు సిద్ధమవుతున్నారు. పలు చోట్ల మూకుమ్మడి



రాజీనామాలు చేస్తుండగా .. కొన్ని చోట్ల ఆందోళనకు దిగుతున్నారు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని 18 మంది సర్పంచ్ లు ఇవాళ బీఆర్ఎస్ పార్టీకి ముక్కుమ్మడిగా రాజీనామా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను తమకు తెలియకుండానే మళ్లిస్తున్నారని .. ఏజెన్సీ ప్రాంతంలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీ ఛైర్మన్ కోవలక్ష్మీ ఆదివాసీ సర్పంచ్‌లను పట్టించు కోవడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులను.. అధికారులు తమకు తెలియకుండా దారిమళ్లిస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచులు ఎంపీడీవో ఆఫీసు ఎదుట ధర్నా చేశారు. తమ డిజిటల్ సంతకాలు ఫోర్జరీ చేసి 15వ ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లించిన అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ.. హుజూరాబాద్ ఠాణాలో అదే మండలం చెల్బూర్ సర్పంచ్ మహేందర్ ఫిర్యాదు చేశారు. మండల పంచాయతీ అధికారి వేముల సురేందర్, పంచాయతీ కార్యదర్శి మేకల రాజేందర్ తమ డిజిటల్ సంతకాలు ఫోర్జరీ చేసి డబ్బులు డ్రా చేశారని కంప్లైంట్?లో పేర్కొన్నారు. వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు డిజిటల్ కీని తనకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్ల తీరుపై ఆగ్రహం

**నల్ల కండువాలతో మేడ్చెల్ కౌన్సిలర్ల నిరసన**

**మేడ్చల్,డిసెంబర్27(ప్రజామంటలు):** మేడ్చెల్ మున్సిపాలిటీలో మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్ వ్యవహారశైలిపై అధికార పార్టీ కౌన్సిలర్లు నిరసనకు దిగారు. నల్ల కండవాలు వేసుకొని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆందోళన చేపట్టారు. కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం మున్సిపల్ ఆవరణలో బైఠాయించిన 16 మంది బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు చైర్ పర్సన్?కు హఠావో, మేడ్చల్?కు బచావో అంటూ నినాదాలు చేశారు. అవినీతి పాలన తమకు వద్దంటూ నిరసన తెలియజేశారు. అభివృద్ధి పనులకు తమ వార్డులు నోచుకోవడం లేదని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చిన రెవెన్యూను పక్క దోవ పట్టిస్తున్న మేడ్చల్ చైర్ పర్సన్, కమిషనర్ ను సస్పెండ్ చేయాలన్నారు. అన్ని జిల్లా అధికారులకు వినతిపత్రాలు ఇచ్చామని.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.

# ఉద్యమిస్తే అక్రమకేసులు బనాయింపు

**సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం: ఎమ్మెల్యే**

**సిద్దిపేట,డిసెంబర్27(ప్రజామంటలు):** ప్రజాసంఘాలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, రైతులు దేనిపైనైనా ఉద్యమిస్తే జైలుకు పంపుతున్న సంఘటనలు చూస్తున్నామని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నిరసనలు తెలిపేవారి గొంతు నొక్కడమే పనిగా పెట్టుకుందన్నారు. కొత్త జిల్లాల్లో ఇప్పుడు సమస్యలు నెలకొన్నాయని, ఆర్థిక సమస్యలు వేధిస్తున్నాయని అన్నారు. పూర్తిస్థాయిలో సిబ్బంది నియామకం జరగలేదన్నారు. ఉద్యమం ద్వారా తెలంగాణ సాధించుకున్న రాష్ట్రంలో సమస్యలపై ఉద్యమించడం నేరంగా మారిందని ఆయన మండిపడ్డారు. వివిధ పోరాటాలు చేసి సాధించిన సొంత రాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యమ నేతలపై అక్రమ కేసులు నమోదు చేయడం అప్రజాస్వామికమని తెలంగాణ ఉద్యమంలో విధ్వంసాలు, హింసలు చేలరేగినా.. గత పాలకులు ఉద్యమ నేతలను జైలుపాలు చేసిన దాఖలాలు లేవన్నారు.







## కాలము విష సర్పంలాంటిది కలియుగంలో

# భగవన్నామస్మరణనే మోక్ష సాధనం


**అంబర్ పేట డిసెంబర్ 27( ప్రజా మంటలు):** కాలం విష సర్పం లాంటిదని కలియుగంలో భగవన్నామస్మరణ మోక్ష సాధనమని శ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు. అంబర్ పేటలోని రాణా ప్రతాప్ సింగ్ ఫంక్షన్ హాల్ లో జగిత్యాల వాస్తవ్యులు నంబి వేణుగోపాల ఆచార్యులు శ్రీమద్ భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం కొనసాగుతుండగా మంగళవారం సాయంత్రం జీయర్ స్వామి సప్తాహ వేదికను సందర్శించి భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేస్తూ భాగవతం అంటే సకల వాంగ్మయసారమే భాగవత సారమని అన్నారు. భాగవతం వింటేనే మోక్షం వస్తుందని అన్నారు. వ్యాసునికి సరస్వతీదేవి శాపం ఇవ్వగా తిరిగి వ్యాసుడు సరస్వతికి శాపం ఇవ్వడం వల్లనే సరస్వతీ నది అంతర్వాహినిగా ప్రవహిస్తోందని గుర్తు చేశారు. భాగవత సప్తాహం ఆలకిస్తున్న భక్తులకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆశి: పూర్వక మంగళ శాసనాలు అందజేశారు. ఈ సందర్భంగా సినీ సంగీత దర్శకులు ధర్మపురి వాస్తవ్యులు లక్ష్మణ సాయి ,మధు బాపు శాస్త్రి, తోపాటు , కొడకండ్ల రాధాకృష్ణ శర్మ మోహన్ గాంధీ, వేలూరి రామకృష్ణారావు, తదితరులు భక్తి గీతాలు ఆలాపన చేయగా వారికి స్వామి వారి శేష వస్త్రాలతో పాటు జ్ఞాపికలు జీయర్ స్వామి చేతుల మీదుగా అందజేశారు.





అదేవిధంగా బొనగిరి సురేందర్ దంపతులను కొలిపాక రవీందర్ దంపతులను గౌరిశెట్టి ప్రభాకర్ దంపతులను నాగభూషణం దంపతులను మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ల ను స్వామీజీ చేతుల మీదుగా శేష వస్త్రాలతో పాటు మంగళ శాసనాలు అందజేశారు. నిర్వహకుల పక్షాన జీయర్ స్వామిని నంబి వేణుగోపాల ఆచార్య కౌశిక, సిరిసిల్ల రామశర్మ, మరియు నమిల కొండ రమణాచార్యులు, లక్ష్మణ ప్రసాద్, భాగవత సప్తాహ భక్త బృందము , నిర్వాహకులచే స్వామివారిని సత్కరించారు.




## జాతీయ స్థాయి భరతనాట్య

# కార్యక్రమం మన హైదరాబాద్‌లో...

**హైదరాబాద్ 27 డిసెంబర్ (ప్రజా మంటలు):** భారతీయ కళ, భరతనాట్యమునకు, హైదరాబాద్ కేంద్రము కాబోతున్నది. జాతీయస్థాయిలో భరతనాట్యంలో, అతి నిష్ణాతులైన కళాకారులు, జనవరి 8 2023, "ద లెజెండ్ ఆఫ్ జ్యోతిర్లింగ" అని భరతనాట్య రూపకల్పనతో 22మంది భరతనాట్య దిగ్గజాలు హైదరాబాద్ కి చేరనున్నారు.



భారతీయ ప్రభుత్వం, సంస్కృతి పర్యాటక శాఖ సౌజన్యముతో, అది అద్భుతమైన, అతి అరుదైన, ఈ భరత నాట్య కార్యక్రమము తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నిర్వహించనున్నారు.

40 సంవత్సరాలు నాట్య అనుభవం కలిగిన, జాతీయ, అంతర్జాతీయ అవార్డు గ్రహీత, సునయన నాట్య బృందం అధినేత, నాట్య శిరోమణి శ్రీమతి కనకా సుధాకర్ గారి నాయకత్వంలో, 22 మంది భరతనాట్య కళాబృందం హైదరాబాదులోని, ఖైరతాబాద్ దగ్గర నున్న విశ్వేశ్వరయ్య భవన్ లో సాయంత్రం 6 గంటలకు, భరత నాట్య కార్యక్రమం నిర్వహించనున్నారు.

భారత దేశంలో ఉన్న 12 జ్యోతిర్లింగాలు, వాటి అద్భుతమైన చరిత్రలను తెలుపుతూ, జ్యోతిర్లింగాల విశేషాలు తెలుపుతూ రూపొందించబడుతుంది "ద లెజెండ్ ఆఫ్ జ్యోతిర్లింగ" భరతనాట్య కార్యక్రమం, హైదరాబాద్‌లో జరగడం మొట్టమొదటిసారి. భారతీయ కళాప్రియులు, కన్నుల పండువగా జరిగే ఈ భరతనాట్యం ఈ కార్యక్రమానికి అతిరథ మహారథులు రానున్నారు.

ఈ విశేషమైన కార్యక్రమాన్ని, తిలకించుటకు, అందరికీ ఆహ్వానం ఉందని, కార్యక్రమానికి రా తెలిసినవాళ్లు వారి పేర్లు నమోదు చేసుకుంటే బాగుంటుందని, కార్య నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ బసవరాజు శ్రీనివాస్ గారు, శ్రీ లక్కరాజు కాశీనాథ్ గారు, డాక్టర్ సంతోష్ గారు, డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్, ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమానికి, గ్లోబల్ ఈల్లిమినీ, బిఎస్ఎస్ ఎఫ్, ఇదం బ్రాహ్మ్యం, సదాచార విప్ల సమితి, వంటి ఆర్గనైజేషన్స్, సంధానముతో నిర్వహించబడుచున్నది.

ఈ కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని తెలుసు కొనుటకు మొబైల్ నెంబర్ 9182164612. కమిటీ సభ్యులు శ్రీ విశాల్ గారికి కాల్ చేయవచ్చు.

# ఎన్ని ఉద్యోగాలిచ్చారో ముందు చెప్పండి

**దేశంలో పరిశ్రమలను అమ్మడం ఎంతవరకు సబబు**

**విశాఖ ఉక్కు అమ్మకం, సింగరేణి ప్రైవేటీకరణను ఆపాలి**

**మాజీకేంద్రమంత్రి వేణుగోపాలాచారి డిమాండ్**

**ఆదిలాబాద్,డిసెంబర్27(ప్రజామంటలు):** దేశంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో లెక్క చెప్పే దమ్ముందా అని బిజెపిని కేంద్ర మాజీమంత్రి డాక్టర్ ఎస్.వేణుగోపాలాచారి నిలదీశారు. కేంద్రంలో ఏనిమిది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వల్ల యువతకు ఉపాధి,ఉద్యోగావకశాలు దక్కకుండా పోయాయని అన్నారు. ఉన్న పరిశ్రమలను అప్పనంగా అమ్మడం మినహా చేసిందేమీ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వల్ల రాష్ట్ర యువతకు దక్కిన ఉద్యోగాలెన్నో చెప్పగలరా? అని అడిగారు. తప్పించుకుని తిరిగే బిజెపి సర్కార్ అని మండిపడ్డారు. ధాన్యం కొనరు...రైతులను ఆదుకోరు..నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వలేని అసమర్థులని ఆయన మండిపడ్డారు. జవాబుదారీ తనం లేని దిక్కుమాలిన పాలన సాగుతోందన్నారు. విశాఖలాంటి ఉక్కు పరిశ్రమను అమ్మాలనడం, సింగరేణి బొగ్గుబావులను ప్రేవేటీకరించడం నిజం కాదా అన్నారు. అంలాంటి మీరు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడమా అని అన్నారు. ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశామో డిపార్టుమెంట్ల వారీగా వివరాలన్నీ ప్రజల ముందు ఉంచిన ఘనత సిఎం కెసిఆర్‌దని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని పెట్టుబడుల స్వర్గంగా, ఉద్యోగ ఉపాధి దుర్గంగా నిలబెట్టింది కెసిఆర్ అన్నారు. ఇక్కడి యువతకు ఉపాధి కోసం చేపట్టిన భారీ పారిశ్రామిక పార్కులకు, ఉద్యోగ ఉపాధి ప్రయత్నాలకు ఒక్కపైసా అదనపు సాయం చేయని దుర్మార్గపు సర్కారు మీదన్నారు. హైదరాబాదుకున్న అద్భుత అవకాశమైన ఐటిఐఅర్ ప్రాజెక్టును రద్దు చేసింది కేంద్రం కాదా? అని ప్రశ్నించారు. లక్షలాది యువత ఐటి జాబ్స్ గండి కొట్టి.. యువతరం నోట్లో మట్టికొట్టి?మళ్లీ మీరే విమర్శలు చేస్తారా? అని మండిపడ్డారు. కేంద్ర రంగ సంస్థలను అడ్డికి పావుశేరు లెక్కన మోడీ ప్రభుత్వం తెగనమ్ముతున్నది వాస్తవం కాదా? అని నిలదీశారు. కొత్త ఉద్యోగాల నియామకాల మాట దేవుడెరుగు కానీ ఉన్న ఉద్యోగులకు దిక్కులేకుండా పోతోందని అన్నారు. ఆర్‌టిసి, విద్యుత్, సింగరేణి లాంటి సంస్థలను కాపాడుకుంటున్న తెలంగాణ ప్రభుత్వంపై కక్షకట్టి వీటిని కూడా దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నది నిజం కాదా అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటున్న మీరు బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మీరు కల్పించిన ఉద్యోగాలు, నోటిఫికేషన్లపైన చెప్పే ధైర్యం ఉందా అని మాజీమంత్రి ప్రశ్నించారు. ఏ రాష్ట్రంలో నైనా తెలంగాణ కంటే ఎక్కువ ఉద్యోగాలిచ్చారా చెప్పాలన్నారు. బిజెపి పాలిత ఉత్తరాది రాష్ట్రాల్లో ఉపాధిలేక లక్షల మంది యువత బతుకుతెరువు కోసం తెలంగాణకు వలస వస్తున్నది నిజం కాదా? అని ప్రశ్నిచారు. యూపి, బీహార్‌ల నుంచి వేలాదిమంది పొట్టపట్టుకుని ఇక్కడికి వచ్చి ఉపాధి పొందుతున్న సంగతి మీకు తెలుసా అని ప్రశ్నింరచారు. తెలంగాణలో కెసిఆర్ సర్కార్ తీసుకున్న నిర్ణయాల వల్లనే ఇక్కడ ఉపాధి అవకాశాలుపెరగడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఉద్యోగ ఖాళీలు ప్రకటించి ముందు వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. హామీ ఇచ్చిన ఐటిఐఆర్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటి హామీలపై కేంద్రాన్ని ప్రశ్నించాలన్నారు. అలాగే కృష్ణా జలాల్లో వాటా తేల్చాలన్నారు. ఇవన్నీచేసినప్పుడే బిజెపిని ప్రజలు నమ్ముతారని గుర్తించాలని డాక్టర్ చారి అన్నారు.

# రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ వినియోగం

**వరినాట్లే కారణమన్న అధికారులు**

**హైదరాబాద్,డిసెంబర్27(ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. రాష్ట్రంలో డిసెంబర్‌లో 13వేల మెగావాట్లకుపైగా వినియోగించినట్లు అధికారులు తెలిపారు. రికార్డు స్థాయిలో ఉదయం 8గంటలకు 13,403 మెగావాట్ల విద్యుత్ జరిగిందని, డిసెంబర్‌లో ఇంత మొత్తంలో ఎన్నడూ లేదని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో వరినాట్లు పెరగడమే విద్యుత్ డిమాండ్‌కు కారణమని చెబుతున్నారు. నిరంతర విద్యుత్ సరఫరాతో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని అధికారులు వెల్లడించారు. వేసవిలో 15వేల మెగావాట్ల వరకు డిమాండ్ వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. డిమాండ్ పెరిగినా నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు.

# హెటిరో కోవిడ్ ఔషధానికి ఆమోదం

**నిర్మాకామ్ కాంబో ప్యాక్ ప్రారంభం**


**హైదరాబాద్, డిసెంబర్ 27 (ప్రజామంటలు):** కోవిడ్‌పై పోరం సల్పేందుకు హెటెరో సంస్థ అభివృద్ధి పరిచిన ఔషధం నిర్మాకామ్ జనరిక్ వెర్షన్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్) సిఫార్సు (ప్రిక్వాలిఫికేషన్ ఆఫ్ మెడిసిన్స్ ప్రోగ్రామ్) లభించింది. ఈ విషయాన్ని హెటెరో సంస్థ సోమవారం వెల్లడించింది. నిర్మాత్రెల్విర్ 150 ఎంజి (రెండు ట్యాబెట్లు), రిటోనావిర్ 100 ఎంజి (ఒక ట్యా÷-లబెట్) కలిపి నిర్మాకామ్ అనే కాంబో ప్యాక్‌ను హెటెరో ప్రారంభించింది. ఈ కాంబో ప్యాక్‌నే డబ్ల్యూహెచ్‌ఓ సిఫార్సు చేసింది. ఆసుపత్రిలో చేరే ప్రమాదం ఎక్కువగా ఉన్న కోవిడ్?19 రోగులకు అంటే వ్యాక్సినేషన్ పొందని, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న కోవిడ్ రోగులకు నిర్మాత్రెల్విర్?రిటోనావిర్‌ను ఇవ్వవచ్చు అని డబ్ల్యూహెచ్‌ఓ బలంగా సిఫార్సు చేసినట్లు హెటెరో ఒక ప్రకటనలో తెలిపింది. కోవిడ్ నిర్ధారణ అయిన తరువాత వీలైనంత త్వరగా లేదా కోవిడ్ వ్యాధి లక్షణాలు కనిపించిన ఐదు రోజుల్లోపు ప్రిస్క్రిప్షన్ ప్రకారమే ఈ మందును వాడాలని హెటెరో తెలిపింది. దేశంలోని అన్ని హెటెరో ఎలాంట్లలోనూ ఈ నిర్మాకామ్ తయారువుతోంది. కాగా, ఈ ఔషధాన్ని తయారు చేయడానికి, మార్కెట్ చేయడానికి డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డిసిజిఐ) ఇప్పటికే అత్యవసర వినియోగ అనుమతి ఇచ్చింది.

# ఇద్దరు రైతుల ఆత్మహత్యల దోషి కెసిఆర్

**భూమిపోరాటంలో ఇద్దరిని బలితీసుకున్నారు**

**పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ట్వీట్**

**హైదరాబాద్,డిసెంబర్27(ప్రజామంటలు):** తమ కుటుంబాలకు జీవనాధారమైన భూములు దూరం కావడంతో మనస్తాపానికి గురైన ఇద్దరు యువకులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఒకే రోజు వేర్వేరు చోట్ల కొన్ని గంటల వ్యవధిలో జరిగిన ఈ రెండు విషాద ఘటనల్లో ప్రభుత్వమే దోషి అని రేవంత్ రెడ్డి ఆరోపించారు.



ఒకనాడు ఇదే భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందన్న విషయం కేసీఆర్ గుర్తు పెట్టుకుంటే మంచిదని అంటూ రేవంత్ రెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోర్పట్లలో డబల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం కోసం తమ భూమిని లాక్కున్నారనే మనస్తాపంతో నందీశ్వర్ అనే యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా తిమ్మాపూర్‌లో తమ ఊరు ముంపునకు గురవుతుండడంతో ప్రభుత్వం నుంచి పరిహారం అందక.. పెండ్లికుదరక బాలస్వామి అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ రెండు ఘటనలను ప్రస్తావించిన రేవంత్ రెడ్డి వారి ఆత్మహత్యలకు ప్రభుత్వమే దోషి అని.. భూమి లాక్కొని ఇద్దరు యువకుల ప్రాణాలు బలిగొన్నదని ఆరోపించారు.

## ఓరుగంటి ఉష పుట్టినరోజు రక్తదానం

**జనగామ డిసెంబర్ 27 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ట్రాన్స్ జెండర్ అధ్యక్షురాలు ఓరుగంటి ఉష పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జనగామ జిల్లా ఆస్పత్రిలో ఓరుగంటి ఉష పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన చిన్నారి, అప్సర, ఆకాంక్ష, అశ్విత, సంధ్య ,శ్రీవాణి, సోమరాజు,



మనీ, రాజు, అమ్మ ఫౌండేషన్ టీం సభ్యుల ఉల్లెంగుల మణికంఠ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ.... ట్రాన్స్ జెండర్ ఓరుగంటి ఉషా పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసే జరుపుకోవడం చాలా సంతోషమని సమాజంలో సామాజిక సేవా కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్స్ మానవత్వాన్ని చాటుకుంటున్నారని కొనియాడారు, ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని రక్త నిధి ఏర్పాటు లక్ష్యంగా అత్యవసర సమయాలు ఆపరేషన్ నిమిత్తం రక్త నిధి ఏర్పాటు లక్ష్యంగా ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వల్ల ప్రాణాలు నిలబడతాయని ఎటువంటి అపోహలకు తావు లేకుండా ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ సంయుక్త కార్యదర్శి మల్లిగారి రాజు, డాక్టర్ రాం నరసయ్య, మంతెన మణికుమార్, వంగ భీమ్ రాజ్, సల్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం విజయవంతం చేయాలి



**సైదాపూర్ మండలం డిసెంబర్ 27 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించబడును. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ హాజరవుతారు. కావున ఈ సమావేశానికి బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అందరూ హాజరై విజయవంతం చేయగలరని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య తెలిపారు.

## బద్దం ఎల్లారెడ్డి పోరాట బాటలో పయనిద్దాం

**హుస్నాబాద్ 27 డిసెంబర్ (ప్రజామంటలు):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరజీవి బద్దం ఎల్లారెడ్డి 44వ వర్ధంతి సందర్భంగా మంగళవారం



హుస్నాబాద్ పట్టణంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.... ఆనాడు నిజాం నవాబు రజాకార్లు పేద ప్రజలను సిస్తుల పేరా దోపిడి చేస్తు వెట్టి చాకిరీ బానిసత్వాన్ని తరిమికొట్టి నిజాం నవాబు పాలకులను గడగడలాడించిన గొప్ప యోధుడు బద్దం ఎల్లారెడ్డి దున్నేవాడికే భూమి కావాలని ఆనాటి పోరాట నినాదం వల్లే భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐ ఆధ్వర్యంలో లక్షలాది ఎకరాల భూమిని పంచింది సిపిఐ అని ఆయన అన్నారు. బద్దం ఎల్లారెడ్డి పోరాట బాటలోనేటి యువత పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు బద్దం ఎల్లారెడ్డి చిత్రం పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోండి

**మంత్రి తలసాని**

**సికింద్రాబాద్ డిసెంబర్ 27 (ప్రజామంటలు):** అన్ని రకాల వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలని మంత్రి



తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన నివాసంలో బండ మైసమ్మ నగర్ కు చెందిన మానస గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా మెరుగైన వైద్యం చేయించుకోలేక సహాయం కోసం మానస కుటుంబ సభ్యులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఆశ్రయించారు. మంత్రి చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక సహాయం పత్రం (ఎల్.ఒ.సీ) ని మానస కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు. అదేవిధంగా భాగ్యలక్ష్మి కాలికి చికిత్స కోసం లక్ష రూపాయలు మంజూరు కాగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ పేట కు చెందిన తెరాస నాయకులు లక్ష్మీపతి తదితరులు ఉన్నారు.

## నేత్ర పర్వముగా సేవాశ్రీ లయన్స్ ప్రాంతీయ మహాసభ

**4 లక్షల సేవా కార్యక్రమాలకు శ్రీకారం**

**ఆకట్టుకున్న బ్యానర్ ప్రజెంటేషన్**

**రీజియన్ క్లబ్స్ కు అవార్డ్స్ అందజేత**

**భీమదేవరపల్లి డిసెంబర్ 27 (ప్రజామంటలు):** ఆపదలో ఉన్నవారిని తక్షణం ఆదుకునే సేవా సంస్థ లయన్స్ అని జాతీయ మల్టీపుల్ స్థాయిలో వరంగల్ ఉమ్మడి జిల్లా లకు చెందిన 320 ఎఫ్ అన్ని రకాల సేవా రంగములో ప్రథమ స్థానములో ఉందని 320 ఎఫ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ ఎమ్ విద్యాసాగర్ రెడ్డి కితబిచ్చారు. హనుమకొండ చింతగట్టు సమీపములోని కె ఎల్ ఎన్ కన్వన్షన్ లో ఈ రోజు నేత్ర పర్వముగా నిర్వహించిన రీజియన్ 4 సేవా శ్రీ లయన్స్ ప్రాంతీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ కటంగూరు రాంగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమ్మేళనంను రీజియన్ ప్రథమ మహిళ కటంగూరు సుభాషిణి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సదస్సులో మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ మాట్లాడుతూ 320 ఎఫ్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు నేతృత్వములోని ఉమ్మడి జిల్లాకు చెందిన 76 క్లబ్ ల ద్వారా కనీసం ప్రతిరోజు లక్ష రూపాయలకు పైగా వెచ్చించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయిని కొనియాడారు. రీజియన్ 4 పరిధిలో 9 క్లబ్ ల ద్వారా ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేసుటకు లక్షల రూపాయలు కేటాయించి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన రీజియన్ చైర్మన్ రాంగోపాల్ రెడ్డి కృషి ఇతర రీజియన్ లకు ఆదర్శముగా ఉందన్నారు.

**పాఠశాలల దత్తత అభినందనీయం:**

లయన్స్ క్లబ్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని కనీస వసతుల కల్పనకు చేయూత నివ్వడం అభినందనీయమని హనుమకొండ జిల్లా విద్యాశాధికారి డా. అబ్దుల్ హై అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆయన లయన్స్ సేవలు వినియోగించుకొని విద్యార్థులు ఉన్నతముగా ఎదగాలని ఆకాక్షించారు.

**ఆకట్టుకున్న బ్యానర్ ప్రజెంటేషన్:**

రీజియన్ పరిధిలోని లయన్స్ క్లబ్ అఫ్ హనుమకొండ ట్రైసిటి, హనుమకొండ సాహసి, హనుమకొండ ఎథిక్స్, హనుమకొండ ధీర, వరంగల్ నిటినియన్స్ ఇంజనీర్స్, వర్ధన్నపేట, హనుమకొండ అభయ, హనుమకొండ సేవామిత్ర, హనుమకొండ శ్రీనివాస రామానుజన్ క్లబ్ భాద్యులు గత ఆరు మాసములలో క్లబ్ లు అందించిన సేవాకార్యక్రమముల వివరాలను తెలియపరుస్తూ ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ ఎకరూప దుస్తులు ధరించి, అద్భుత నృత్యలతో అలరింపజేశారు.

**సేవా కార్యక్రమాలకు శ్రీకారం - గ్రామీణ విద్యార్థికి ఆర్థిక సహాయం**

కొండూరు గ్రామానికి చెందిన ఎమ్.బి.బి.ఎస్. విద్యార్థిని మరపల్లి రేష్మకు ఉన్నత చదువులో భాగముగా వర్దన్నపేట క్లబ్ ద్వారా 15 వేల రూపాయలు, మల్టీపుల్ చెర్మన్ విద్యాసాగర్ రెడ్డి 10 వేల రూపాయలు, రీజియన్ చైర్మన్ రాంగోపాల్ రెడ్డి 5 వేల రూపాయలు, జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి 2000 రూపాయలు, మొత్తం 32 వేల రూపాయలు అందజేయడంతో పాటు, డెడ్ బాడీ ఫ్రీజర్, కుట్టుమిషన్, వీల్ చైర్, క్రీడా సామాగ్రి, ఫాన్స్ లు రీజియన్ మీట్ లో అందించారు. ప్రధాన వక్త స్వదేశీ జాగరణ మంచ్ కు చెందిన సౌమిత్రి లక్ష్మణాచార్యులు ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విడిజి 2 గా ఎన్నికల బరిలో ఉన్న డా. అజిత్ కుమార్, డా. చంద్రశేఖర్ ఆర్య, నరహరి సుధాకర్ రెడ్డి లు ఈ రీజియన్ పరిధిలోని సేవాకార్యక్రమాలను కొనియాడారు.







**పాల్గొన్న ప్రముఖులు:**

ఉమ్మడి జిల్లా లోని 8 లయన్స్ రీజియన్ లలో తొలి ప్రాంతీయ మహాసభ జరగడం విశేషం. ఈ సమ్మేళనంలో మల్టీపుల్ నేతలు, పూర్వ జిల్లా గవర్నర్లు ముచ్చ రాజిరెడ్డి, ప్రొ. వంగాల గోపాల్ రెడ్డి, డా. కె రాజేందర్ రెడ్డి, టి. లక్ష్మినరసింహా రావు, పోకల చందర్, కె సి జాన్ బన్నీ, జిల్లా నాయకులు నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్ రావు, చంద్రగిరి ప్రసాద్, రీజియన్ మీట్ చైర్మన్ రేవూరి రమణా రెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, మార్కల యాదిరెడ్డి, త్రివేణి రెడ్డి, ఆకుల మహేష్ కుమార్, టి నరేందర్, కల్యాణపు రాజమౌళి, బజాజ్, ఉషామూర్త, రేగురి వెంకన్న, వెంకటస్వామి, దోర్నాల వెంకటేశ్వర్లు, డా. బైరి లక్ష్మినారాయణ, వనం గోపాల్ రావు, జోన్ చైర్మన్ లు జన్నపురెడ్డి రాజిరెడ్డి, బొమ్మినేని నర్సింహారెడ్డి, రీజియన్ కార్యదర్శి గోపు రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొనగా, మాస్టర్ ఆఫ్ సెర్మోని గా పెండం వేణుమాధవ్, నెల్లుట్ల రమాదేవిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భాగముగా లయన్స్ పేరిట అందంగా ప్రచురించిన 2023 డైరీని పాల్గొన్న అతిధులు ఆవిష్కరించారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన

**ధరణి పోర్టల్ రద్దు చేయాలని డిమాండ్**

**రైతుల భూసమస్యలు పరిష్కరించాలి**

**రెవెన్యూ రికార్డుల్లో తప్పులపై, అధికారుల నిర్లక్ష్యంపై ఆందోళన**

**బుగ్గారం డిసెంబర్ 27 (ప్రజామంటలు):** ధరణి పోర్టల్ ద్వారా ఏర్పడ్డ సమస్యలు ఐదేండ్లు అయినా పరిష్కారంకు నోసుకోకపోవడంతో విసిగి వేసారిన జగిత్యాల జిల్లా



బుగ్గారం రైతులు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి ఆధ్వర్యంలో బుగ్గారం రైతులు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రైతు సమస్యలపై, ధరణి పోర్టల్ ద్వారా ఏర్పడ్డ సమస్యలపై, రెవెన్యూశాఖ రికార్డులలో గల్లంతైన భూముల పట్ల, అధికారుల నిర్లక్ష్యం పట్ల నినాదాలు చేశారు. ధరణి పోర్టల్ ను వెంటనే రద్దు చేయాలని, రైతుల సమస్యలన్నీ వేంటనే పరిష్కరించి, రికార్డులలో సరిచేయాలని వారంతా డిమాండ్ చేశారు. రికార్డుల్లో గల్లంతైన భూముల వివరాలు తెలుపకుండా పిర్యాదు చేసినా స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు, సిబ్బంది పై రైతులు మండి పడ్డారు. దరఖాస్తు చేసి పీజులు చెల్లించినా పహాణీ నకళ్ళు ఇవ్వడం లేదని, ఆన్ లైన్ లో సర్వే రుసుము చెలించినా సర్వే చేయడం లేదని రైతులు అధికారుల ప్రవర్తనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించకపోతే బాధిత రైతులంతా ఒక సంఘంగా ఏర్పడి న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం బుగ్గారం తహసీల్దార్



కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, కో-చైర్మన్ పెద్దనవేని రాగన్న, విడిసి ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, కళ్లెం నగేష్, ఏలేశ్వరం శంకరయ్య, బాధిత రైతులు నక్క రాజలింగు, పుప్పాల గంగన్న, పుప్పాల వినోద్, జంగ నీరజ్, సామల్ల శ్రీను, ముదారి ఉమేష్, కోలేటి మహేష్, పరుమల్ల వెంకటేష్, చింతపండు బుచ్చన్న, గనవేని రవి, ఎం.సత్తయ్య, సీగిరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృషి - పట్టుదలతో విజయం సాధించిన చిందం స్వప్న

**తెలంగాణ కొలువుల జాతరకు గర్షకుర్తి వాస్తవ్యురాలు**

గర్షకుర్తి వాస్తవ్యురాలు చిందం కొత్తిటి స్వప్న తెలంగాణ హైకోర్టు జూనియర్ అసిసెంట్ ఉద్యోగానికి ఎన్నికయ్యింది. చిందం వెంకటస్వామి విజయలక్ష్మిల కోడలు అయిన స్వప్న ఎలాంటి శిక్షణకు వెళ్ళకుండానే సొంతంగా కేవలము ఇంటర్నెట్ సదుపాయాన్ని వినియోగించుకుని ఇంట్లోనే ప్రిపేర్ అయి ఉద్యోగ అర్హత సాధించడం జరిగింది. కృషి పట్టుదల ఉంటే స్వయం కృషితో సాధించడం విశేషం. పెళ్ళైన 15 సంవత్సరం ల తర్వాత ఉద్యోగ సాధన చేయడం విశేషం. యువత సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే ఇంటర్నెట్ సదుపాయాల ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమేనని స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా గర్షకుర్తి గ్రామ సర్పంచ్ అలువాల నాగలక్ష్మి తిరుపతి, ప్రముఖ రచయిత్రి శ్రీమతి చిందం అంకారపు సునీత, ఎల్.డి.ఎం ఆఫ్ కామారెడ్డి జిల్లా



చిందం రమేష్, ఎం.పి.టి.సి. రజిత రమేష్, చిందం రామస్వామి, కుటుంబ సభ్యులు గ్రామ సభ్యులు, శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

## పంచముఖ హనుమాన్ దేవాలయంలో మహా పడిపూజ

**భీమదేవరపల్లి డిసెంబర్ 27 (ప్రజామంటలు):** మండలంలోని కొప్పూరు గ్రామంలోని గద్దలబండ పంచముఖ హనుమాన్ దేవాలయములో అర్చకులు,




గురుస్వామి ఉపేంద్ర శర్మ నేతృత్వంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవాన్ని కాసం రమేష్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారణ స్వాములు పెద్ద ఎత్తున మహా పడిపూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గద్ద రాజమణి, గురు స్వాములు జాన రమేష్, చేరాల తిరుపతి, శనిగరం సదానందం, శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజ మహోత్సవం

**పాల్గొన్న డిసిసి అడ్డూర్ లక్ష్మణ్ కుమార్**

**గొల్లపల్లి డిసెంబర్ 27 (ప్రజామంటలు):** భీమ్ రాజు పల్లి అయ్యప్ప పడిపూజ నిర్వహిస్తున్న గురు స్వాములు, అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న డిసిసి అడ్డూర్ లక్ష్మణ్ కుమార్. గొల్లపల్లి మండలంలోని భీమ్రాజు పల్లి గ్రామంలో బొమ్మెన



కుమార్ గురుస్వామి నరేందర్ పేరు స్వామి ముక్తామని గద స్వామి స్వగృహంలో శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం మంగళవారం కనుల పండుగ జరిగింది గురువారం సామలు బ్రహ్మ శ్రీ కట్ట సత్యనారాయణ గందేవేణు గంధం పరంధాములు, అల్లాడి వెంకన్న, గురుస్వాముల నేతృత్వంలో పూజలు చేశారు గణపతి సుబ్రహ్మణ్య గౌరీ దేవి అయ్యప్ప స్వామికి పూజలు చేశారు. 18 మెట్లపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్త శ్రద్ధలతో 18 మెట్లపై జ్యోతి ప్రజలన కన్య స్వాములతో చేశారు. అయ్యప్ప విగ్రహానికి పూలు, పండ్లు, పంచామృతం అభిషేకాలు చేశారు. డిసిసి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ పూజలో పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి అయ్యప్ప భక్తులు భారీ ఎత్తున హాజరైనారు. ఈ సందర్భంగా జానపద గాయకులు కిష్టంపేట రమేష్ రెడ్డి, గణేష్, రవి అయ్యప్ప స్వాముల భజన స్వాములు పాడిన పాటలు, పేటతుళ్ళి ఆటలు ఆకట్టుకున్నాయి. అనంతరం భిక్ష ఏర్పాటు చేశారు. డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గురు స్వాములు తాండ్ర లక్ష్మణ్ తోట్ల లక్ష్మి గౌడ్ కచ్చు కొమురయ్య, పప్పుల వెంకన్న అల్లాడి రాజన్న, దూస రాజేందర్ తాటిపాముల రమేష్, అల్లాడి గోవర్ధన్, బుజ్జన్న, తిరుపతి, సర్పంచ్ రేవెళ్ల సత్యనారాయణ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి మండలంలో రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఎల్కతుర్తి డిసెంబర్ 27 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతల మయం అవ్వడంతో గ్రామాల సర్పంచులు మండల పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎల్కాతుర్తి నుండి దామెర వరకు అలాగే గోపాల్పూర్ నుండి ముల్కనూర్ రోడ్డు వరకు శంకుస్థాపన చేయడం జరిగినది. దాదాపు 10 కోట్ల వ్యయం చేయడం జరుగుతుంది. కార్యక్రమంలో



ఎమ్మెల్యే సతీష్ బాబు, జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్, సింగల్ విండో చైర్మన్ రవీందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్య గౌడ్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల శ్రీను కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**సైదాపూర్ డిసెంబర్ 27 (ప్రజామంటలు):** పద్మశాలి కుల బాంధవుడు నల్ల శ్రీను కొన్ని ఆర్థిక పరిస్థితుల వల్ల ఆత్మహత్య చేసుకున్నందుకు గాను వారి కుటుంబానికి



జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి కొండ గణేష్ మరియు వెనుకేపల్లి సైదాపూర్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎక్లాస్పూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండేటి వెంకటేశం మరియు మండల ఉపాధ్యక్షుడు గుండేటి శ్రీనివాస్ మండల కార్యదర్శి గాజుల రమేష్ మరియు ఎక్లాస్పూర్ కుల బాంధవులు అందరూ పాల్గొన్నారు.

## డా. వకుళాభరణంకు
# తానా "బహుజనబంధు" పురస్కారం

**హైదరాబాద్ డిసెంబర్ 27 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావుకు ఉత్తర అమెరికా తెలుగుసంఘం (తెలుగు అసోషియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా), ప్రపంచ సాహిత్యవేదికలు "బహుజన బంధు" పురస్కారంను ప్రకటించారు. ఈ పురస్కారంను జనవరి 1న, 2023 రవీంద్రభారతిలో నిర్వహించే బహుజనకళా ఉత్సవాలలో ఆయనకు తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి ఇతర ప్రతినిధుల సమక్షంలో అందచేస్తారు. తానా, ప్రపంచ సాహిత్య వేధిక, తారా ఆర్ట్స్ అకాడమి సహకారంతో తొలిసారిగా "బహుజన కళోత్సవాల"ను హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైశిష్టం, వైవిధ్యం కలిగిన అన్ని సంప్రదాయ, జానపద,



బహుజన కళారూపాలు ప్రదర్శింపబడతాయి. ఇందులో భాగంగానే దశాబ్దాలుగా అంకితభావంతో బీసీల అభ్యున్నతికి నిరంతరం కృషిచేస్తున్న డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావుకు "బహుజన బంధు" పురస్కారం అందజేస్తున్నారు. ఈ పురస్కారం డాక్టర్ వకుళాభరణంకు అందజేయడం సముచితం అని "పురస్కారం ఎంపిక సంఘం' నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు. జనవరి 1, 2023 ఆదివారం అంగరంగ వైభవంగా రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారంను వకుళాభరణంకు అందజేయనున్నట్లు తెలిపారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని తానా ప్రతినిధులు, వివిధ కళారూపాలు ప్రదర్శించే కళాకారులు, బహుజన సాహితీవేత్తలు పెద్దసంఖ్యలో పాల్గొంటారని వివరించారు.

## అయ్యప్ప ఆలయంలో
# పదునెట్టాంబడి పూజ

**ధర్మపురి డిసెంబర్ 27 (ప్రజామంటలు):** ధర్మపురి పుణ్య క్షేత్రంలో నూతన నిర్మిత అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళ వారం ఉదయం నుండి పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. క్షేత్రంలో 63వ నెంబరు జాతీయ



రహదారి పక్కన ఉన్న శ్రీమతి భీమనాతి మంగ, అశోక్ దంపతులు దాతలుగా, దానం గావించిన స్థలంలో అయ్యప్ప భక్తుల సహకారంతో, నూతనంగా రూపు దిద్దుకున్న అయ్యప్ప స్వామి ఆలయంలో, అయ్యప్ప స్వామి సహిత శ్రీగణపతి, శ్రీసుబ్రహ్మణ్య స్వామి, మాలికా పురోత్తమ మాంజామాత ధ్వజస్థంభాదుల ప్రతిష్ఠా కార్యక్రమాలు పూర్తి చేసుకుని, నిత్య పూజలు నిర్వహించబడుతున్న ఈనూ నాలయంలో, మంగళ వారం ఉదయం గురుస్వామి బాలకృష్ణశర్మ ఆధ్వర్యంలో కశౌజ్జల రాజేశ్ శర్మ, రొట్టె పార్థ సారథి, పురాణం సాంబమూర్తి తదితరుల ద్వారా పంచామృత, లఘున్యాస పూర్వక శ్రీ సూక్త, పురుష సూక్త విధివిధాన వేదోక్త సాంప్రదాయ రీతిలో వేదవిదుల ఆధ్వర్యంలో, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అర్చకులు గుండి అశ్విన్, భక్తులకు ప్రత్యేక పూజలు తీర్థ ప్రసాదాదులను అందజేశారు. ఆనంతరం అయ్యప్ప దీక్షా పరులు సామూహిక భిక్షా కార్యక్రమంలో పాల్గొని భజనలు, శరణు ఘోష అనంతరం ఆరగించారు. పెద్ద సంఖ్యలో మహిళలు భాగ స్వాములు అయినారు.

## గిరిజన సమస్యలపై కలెక్టర్‌కు
# వినతిపత్రం ఇచ్చిన సేవాలాల్ సేన

**జనగామ డిసెంబర్ 27 (ప్రజామంటలు):** సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్ ఆదేశానుసారం జనగాం జిల్లా అధ్యక్షులు ధారావత్ శంకర్ నాయక్ అధ్వర్యంలో జిల్లా పరిపాలన అధికారికి వినతి పత్రం



అందజేశారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, గిరిజనులకు అన్యాయం జరుగుతుందని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఫిబ్రవరి 15వ తారీఖున జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా సెలవు దినం ప్రకటిస్తూ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుక నిర్వహణకు జిల్లాకు పది లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని అన్నారు. గిరిజన సమస్యలు హక్కులు రాజ్యాంగపరంగా వెంటనే పేర్కొంటూ ఎస్టీ కమిషన్‌లి వెంటనే ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన స్వంత స్థలంలో ఇల్లు నిర్మాణానికి 3 లక్షలకు బదులుగా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, గిరిజనుల విద్యార్థులు విధానంలో మెరుగుపరుచుటకు గిరిజన విశ్వవిద్యాలయం తెలంగాణలో వెంటనే మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గిరిజన బందును వెంటనే అమలు చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమం సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ మహేందర్, భూక్య రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి, కొర్ర రంగయ్య జిల్లా కార్యదర్శి, బానోత్ సృజన్, ధర్మ జాగరణ సమితి జిల్లా సభ్యులు ధరావత్ భీమ, కార్యవర్గ సభ్యులు ధరావత్ రవి నాయక్, ధారావత్ గణేష్ పాల్గొన్నారు.

# సర్పంచులకు రాష్ట్ర ప్రభుత్వం పంచ్...!

### గుట్టు చప్పుడు కాకుండా కేంద్రం నిధుల మళ్లింపు...

### చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల్లో కూరుకుపోయామని ఆవేదన

### ఆందోళనలో సర్పంచులు

**జగిత్యాల డిసెంబర్ 27 (ప్రజామంటలు):** ఐదు సంవత్సరాల పదవి కాలంలో గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు కృషిచేస్తూ ప్రజల్లో అభిమానం సంపాదించుకోవాలని భావించిన గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వ%శీ% అనుసరిస్తున్న తీరుపట్ల అసహానానికి గురవుతున్నారన్న ఆరోపణలున్నాయి. ప్రభుత్వ%శీ% ఆశించిన స్థాయిలో నిధులు విడుదల చేయకపోవడం ఉన్నవాటితో గ్రామాల్లో రోడ్లు, మురుగు కాలువలు, వివిధ రకాల అభివృద్ధి పనులు చేస్తూ వస్తున్నారు. సర్పంచులకూ మరో ఏడాది పదవికాలం ఉండగా గ్రామాలను మరింత అభివృద్ధి చేద్దామని భావించిన సర్పంచులకు రాష్ట్ర ప్రభుత్వ తీరు గుదిబండగా మారింది. కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు కేటాయించిన నిధులను గుట్టు చప్పుడు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళిస్తుండడంతో సర్పంచ్ లు ఆందోళన చెందుతున్నారు. గత మూడు రోజుల క్రితం గ్రామాలకు కేంద్రం కేటాయించిన నిధులను ఎవరికీ తెలియకుండా డిజిటల్ కీ ద్వారా ఆ నిధులను దారి మల్లించిందని సర్పంచులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీలకు ఇప్పుడున్న బ్యాంక్ ఖాతాలు కాకుండా కొత్త ఖాతాలు తెరవాలని సూచించగా ఏప్రిల్ నెలలో సర్పంచ్, ఉప సర్పంచ్ లు సంయుక్త ఖాతాలు తీశారు. అయితే నిధులు డ్రా చేసుకోవడానికి సర్పంచ్, ఉప సర్పంచ్ లకు డిజిటల్ కీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అదేశించిన డిజిటల్ కీ ఇప్పటి వరకు మాకు ఇవ్వలేదని సర్పంచులు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వమే గ్రామపంచాయతీలకు వంద శాతం నిధులు నేరుగా విడుదల చేస్తే సర్పంచ్, ఉప సర్పంచ్ లు సంయుక్తంగా నిధులు డ్రా చేయాల్సి ఉంటుంది గ్రామాలభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు విడుదల చేస్తుండగా సర్పంచ్ లు వారి గ్రామాలకు అవసరమైన వివిధ రకాల అభివృద్ధి పనులకు ఆనిధులు వెచ్చిస్తూ ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తూ వస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులకు సంబందించిన నిధులు డ్రా చేసుకునే డిజిటల్ కీ రాష్ట్ర ప్రభుత్వం దగ్గరే ఉండడంతో మొన్నటి నిధులను డిజిటల్ కీ ద్వారా జమ కాగానే వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దారి మల్లించడంతో రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ ల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిధుల దారి మల్లింపు విషయం సర్పంచ్ లు సోషల్ మీడియా, పత్రికలు, ఛానల్ల ద్వారా తెలుసుకొని ప్రభుత్వ తీరుపై మండితున్నారు. గత నాలుగు నెలల క్రితం గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబందించి నిధులు డ్రా చేసుకోవడానికి ట్రెజరీ కార్యాలయాల్లో సర్పంచ్ లు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధుల చెక్కులు అప్పగించారు. అయితే ఈ చెక్కులను క్యాన్సల్ చేశామని వీటి స్థానంలో 15 వ ఆర్థిక సంఘం నిధుల చెక్కులు ఇవ్వాలని సర్పంచ్ లను ట్రెజరీ అధికారులు కోరగా 15 వ ఆర్థిక సంఘం నిధులు కుడా పూర్తిస్థాయిలో అంధుబాటులో లేవని మేము చేసిన పనులకు డబ్బులు ఎప్పుడు వస్తాయో తెల్వని పరిస్థితి నెలకొందని సర్పంచ్ లు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నాయాపైసా ఇవ్వకుండా గ్రామ పంచియితీలను మాత్రం అభివృద్ధి చేయాలంటూ తమతో పనులు చేయిస్తుందన్న ఆరోపణలున్నాయి. చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల ఊబిలో కురుకుపోతున్నామని సర్పంచ్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్ కొనుగోలు చేయగా దానికి నెల నెల కిస్తుల రూపంలో అమౌంట్ చెల్లించాలి, అలాగే సిబ్బంది జీతాలు, వీధి లైట్లు, హరితహారం,తాగునీటి క్లోరినేషన్ బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు వాటివి ప్రతి నెల ఖర్చు చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదలలో జాప్యం చేస్తుండడంతో సర్పంచులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు బాగుపడితే దేశం బాగుపడుతుందన్న మహాత్మగాంధీ కళలను రాష్ట్ర ప్రభుత్వం నిరుకారుస్తుందని సర్పంచ్ లు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దారి మల్లించిన నిధులను వెంటనే గ్రామపంచాయతీలకు ఇవ్వాలని సర్పంచ్ లు డిమాండ్ చేస్తున్నారు.



**నిధులు దారి మళ్లించడం దారుణం : బతికేపల్లి సర్పంచ్ శోభారాణి**

కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్ళించడం దారుణమని బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, లింగాపూర్ సర్పంచ్ ఈరెల్లి శంకర్ లు అన్నారు. కేంద్ర నిధులకూ సంబందించి చేసిన అభివృద్ధి పనులకోసం సర్పంచ్ లు డ్రా చేసుకోవడానికి డిజిటల్ కీ ఇవ్వకుండా తానే దగ్గర పెట్టుకొని నిధులు రాగానే గుట్టు చప్పుడు కాకుండ దారి మళ్లించడాన్ని తీవ్రంగా ఖండిస్తూమన్నారు. సైట్ ఫైనాన్స్ నిధులకూ సంబందించి చెక్కులు 4నెలల క్రితం ట్రెజరరిలో ఇస్తే ఇప్పుడు అందులో డబ్బులు లేవని తిరిగి 15 వ ఆర్థిక సంఘం నిధులకు సంబందించిన చెక్కులు ఇవ్వాలని ప్రభుత్వం చెప్పడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల్లో కూరుకుపోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు చీల్లీ గవ్వ ఇవ్వకుండా గ్రామాలను అభివృద్ధి చేయాలంటూ మాతో పనులు చేస్తుందన్నారు. గ్రామాలభివృద్ధి కోసం విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం నిధులు గ్రామపంచాయతీల్లో వెంటనే జామచేయడమే కాకుండా రావాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిధులను జమచేసి గ్రామాలపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని శోభారాణి, శంకర్ లు డిమాండ్ చేశారు.

## కొత్తకొండ వీరభద్రస్వామి
# జాతర బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

### సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్

**భీమదేవరపల్లి డిసెంబర్ 27 (ప్రజామంటలు):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ వీరభద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాలపై మంగళవారం సమీక్ష సమావేశం హనుమకొండ జెడ్పి చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా జాతర బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఏ ఒక్క భక్తుడికి అసౌకర్యం కలుగకుండా జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలు వచ్చే ఏడాది జనవరి 10 వ తేదీ నుండి18 వరకు జరుగనున్న నేపద్యంలో జాతర ఏర్పాట్లపై వీరభద్రస్వామి ఆలయం ప్రాంగణంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్, జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%౼%. రవాణా, ట్రాఫిక్, నియంత్రణ, త్రాగునీరు, లైటింగ్, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కొత్తకొండ వీరభ్రస్వామి మహా జాతరకు 5 లక్షల నుండి 6 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని చెప్పారు. వచ్చే ప్రతీ భక్తుడికి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎక్కువ మంది రానున్న నేపథ్యంలో రహదారిపై ట్రాఫిక్ సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. అదే విధంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని త్రాగు నీరు సమస్య రాకుండ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టంగా పారిశుద్ధ్య నిర్వహణ ను చేపట్టాలని మండల అధికారులను కోరారు. లైటింగ్ , మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు కల్పించాలని, భక్తులు ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది పడకూడదని అధికారులను కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జెడ్పిటిసి వంగ రవీందర్, కొత్తకొండ సర్పంచ్ దూడల ప్రమీల సంపత్, ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, దేవాలయ కార్య నిర్వాహణాధికారి కిషన్ రావు, కొత్త కొండ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, కాజీపేట ఏసిపి శ్రీనివాస్, దేవాదాయ శాఖ ఏసి రామాల సునీత, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి, ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్, వంగర ఎస్సై మౌనిక రెడ్డి, జిల్లా








పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా ప్రొఫెషన్ ఎక్సైజ్ అధికారి చంద్రశేఖర్, ఎక్సైజ్ ఎస్సై సౌమ్య, వరంగల్ 1 వ డిపో మేనేజర్ శ్రీనివాసరావు, నీటిపారుదల శాఖ ఈఈ మల్లేశం, డి ఈ శ్వేత, మిషన్ భగీరథ డిఈ బాలరాజు, ఏఈ రాజమల్లారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాజిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సురేందర్ తో పాటు వివిధ శాఖల అధికారులు, మండల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ 2.50 లక్షల ఎల్ఓసి అందజేత

**చిగురుమామిడి డిసెంబర్ 27 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ వి గ్రామ అధ్యక్షుడు కోనేటి రాజు ఇటీవల అనారోగ్యానికి గురికాగా అతని అనారోగ్యము ఆర్థిక పరిస్థితుల గురించి హుస్నాబాద్ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా నిమ్స్ హాస్పిటల్ లో వైద్య ఖర్చులకోసం రెండున్నర లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ కి, జడ్పిటిసి గీకురు రవీందర్ కు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పన్యాల శ్యాంసుందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి ముదిమాణిక్యం, గ్రామ ఉపసర్పంచ్ ముంజ శిరీష -ప్రకాష్ గౌడ్, చిగురుమామిడి పట్టణ శాఖ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి సర్వర్ పాషా కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మాజీ మండల అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బెజ్జంకి అంజయ్య,



పోటు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# "రాగి జావా" పంపిణీ చేసిన మున్సిపల్ చైర్పర్సన్

**జగిత్యాల 27 డిసెంబర్ (ప్రజామంటలు):** శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ ఓల్డ్ హైస్కూల్ లో విద్యార్థులకు ఉచిత ఉదయపు పోషకాహార పానీయం రాగి జావా పంపిణీ చేసిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. చైర్పర్సన్ మాట్లాడుతూ.... సత్యసాయి





ట్రస్ట్ వారు ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా అభినందనీయం.

**"రాగి జావా ఆరోగ్యానికి మంచిది"**

ప్రతి ఒక్కరూ ప్రతి రోజు 'రాగి జావా తాగడం వలన ఆరోగ్యంగా ఉంటారు. ఒక గ్లాస్ రాగి జావా అమృతంలా పని చేస్తుంది. మనమందరం ఆరోగ్యాంగా ఉండాలనే ఉద్దేశంతో సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారు ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చుక్క నవీన్, సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ రీజినల్ డైరెక్టర్ ఉటూరి శ్రీకాంత్, ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్, రాజశేఖర్, రాజు, భూమేశ్వర్, ప్రిన్సిపాల్ ఆనందరావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరసన చేపట్టిన జిల్లా
# ఓ.సి, బి.సి. విద్యుత్ అసోసియేషన్స్

**జగిత్యాల 27 డిసెంబర్ (ప్రజామంటలు):** రాష్ట్ర ఓ.సి., బి.సి. విద్యుత్ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఓ.సి., బి.సి. విద్యుత్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో అక్రమ ప్రమోషన్స్ నిలిపివేయాలని నల్ల బ్యాడ్జీలతో లంచ్ అవర్ డిమానిస్ట్రేషన్ లో నిరసన చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ హైకోర్టు ఆదేశాల ప్రకారం డైరెక్టర్



రిక్రూట్మెంట్ వాళ్లకు మెరిట్ కం సీనియార్టీ మరియు ఆర్ఓఆర్ ప్రకారం 02.06.2014 నుండి అన్ని క్యాడర్లకు పదోన్నతి వర్తింపజేయాలని జగిత్యాల జిల్లా విద్యుత్ సూపరిండెంట్ కు మరొకసారి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓ.సి., బి.సి. అసోసియేషన్ అధ్యక్షులు ఎండి రహీం, కార్యదర్శి ప్రసాద్, జిల్లా ఓసి అసోసియేషన్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్, కార్యదర్శి అశోక్ రెడ్డి మరియు డివిజన్ బిసి కార్యదర్శి పని చంద్రశేఖర్, మెట్పల్లి డివిజన్ అధ్యక్షులు సురేష్, కార్యదర్శి అనంతం, జిల్లా ఓసి జగిత్యాల డివిజన్ కార్యదర్శి ప్రభాకర్ రావు, మెట్పల్లి డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు మరియు రాజమల్లు శంకర్, గంగారెడ్డి , శ్రీనివాసరెడ్డి, సత్తు కుమార్, రవి, అధిక సంఖ్యలో ఓ.సి., బి.సి. ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోలీసు నియామకాల్లో చనిపోయిన అభ్యర్థుల
# కుటుంబానికి ఒక్క ఉద్యోగం కల్పించాలి

**జనగామ డిసెంబర్ 27 (ప్రజామంటలు):** బహుజన్ సమాజ్ పార్టీ జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో చౌరస్తా నుండి శివునిపల్లి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీతో పోలీసు నియామకాల్లో




చనిపోయిన అభ్యర్థులకు నివాళి అర్పిస్తూ,కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సోమవారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోలీసు నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి అవలంభిస్తుందని అని బహుజన్ సమాజ్ పార్టీ జనగాం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి విమర్శించారు. ఈసందర్భంగా లాంగ్ జంప్ 3.8 మీటర్లకు తగ్గించాలని, చనిపోయిన అభ్యర్థుల కుటుంబాలకు 50 లక్షల పరిహారం చెల్లించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రన్నింగ్, షాట్ పుట్ క్వాలిఫై అయిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష రాసే అవకాశం కల్పించాలని, రాష్ట్ర హెూం మంత్రి, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి అభ్యర్థులకు న్యాయం చేయాలని శనిగరపు రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు, బివిఎఫ్ కన్వీనర్ మోకినపల్లి చక్రపాణి, నీరటి దీపక్ రాజ్, బివిఎఫ్ సభ్యులు అభిలాష్, అశోక్, వినయ్, రంజిత్, బన్నీ చంటి రాజేష్, సన్నీ, అన్వేష్ పాల్గొన్నారు.



## సౌత్ సినిమాల్లో నటించాలని ఉందన్న జాన్వీ

అలనాటి అందాల తార శ్రీదేవి తనయిక జాన్వీ కపూర్ గ్లామర్ పాత్రలతో పాటు నటన ప్రధాన్యమున్న పాత్రలు చేస్తూ బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవలే ఆమె నటించిన 'మిల్లీ' రిలీజై మిక్స్డ్ టాక్ తెచ్చుకుంది. కానీ జాన్వీ నటనకు మంచి మార్కులే పడ్డాయి. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ అమ్మడు చెన్నైలోని ఓ స్టోర్ లాంచ్ ఈవెంట్‌కు గెస్ట్‌గా వెళ్లింది. ఈ ఈవెంట్ పలు విషయాలను ప్రేక్షకులతో పంచుకుంది. కాగా ఈ కార్యక్రమంలో జాన్వీని అప్‌కమింగ్ సినిమాల గురించి అడగ్గా.. తాను నటిస్తున్న సినిమాలతో పాటు సౌత్ సినిమాలో నటించాలని ఆశిస్తున్నట్లు తెలిపింది. కాగా గతకొన్ని రోజుల నుండి కొరటాలశివ-ఎన్టీఆర్ సినిమాలో జాన్వీ హీరోయిన్‌గా ఎంపికైనట్లు వార్తలు వస్తున్నాయి. అయితే వీటిపై ఎవరూ స్పందించలేదు. కాగా తాజాగా జాన్వీ త్వరలోనే సౌత్ సినిమాలో నటించాలని ఆశిస్తున్నట్లు తెలిపింది. ఈ స్టేట్‌మెంట్‌తో హీరోయిన్‌గా ఆల్‌మోస్ట్ ఆమెనే కన్ఫార్మ్ అయినట్లు తెలుస్తుంది. దీనిపై ఫుల్ క్లారిటీ రావాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం జాన్వీ కపూర్ 'బావల్', 'మిస్టర్ అండ్ మిస్టర్స్ మహీ' సినిమా చేస్తుంది. వరుణ్ ధావన్‌తో కలిసి చేసిన బావల్ వచ్చే ఏడాది ఏప్రిల్ 9న రిలీజ్ కానుంది



## 'అన్‌స్టాపబుల్ సీజన్-2'తో బాలయ్య సందడి


### ప్రభాస్ తరవాత ఇక పవన్‌తో చాటింగ్

నందమూరి బాలకృష్ణ హోస్ట్‌గా చేస్తున్న 'అన్‌స్టాపబుల్ సీజన్-2' డబుల్ సందడితో దూసుకుపోతుంది. ఈ మధ్య కాలంలో ఈ టాక్ షోకు వచ్చినంత క్రేజ్ దేనికి రాలేదనండంలో అతిషయోక్తి లేదు. సీజన్-1కు అనూహ్య రెస్పాన్స్ రావడంతో ఆహా సంస్థ సీజన్-2ను ఇటీవలే స్టార్ట్ చేసింది. మొదటి ఎపిసోడ్ నుండి ఈ టాక్ షో మంచి వ్యూవర్‌షిప్‌ను సాధిస్తూ వస్తుంది. సినీ ప్రముఖుల నుండి పొలిటీషియన్స్ వరకు అందరితో బాలయ్య చేసిన అల్లరి ప్రేక్షకులను కనువిందు చేస్తుంది. ఇక త్వరలోనే ప్రభాస్ ఎపిసోడ్ టెలికాస్ట్ కానుంది. ఇటీవలే రిలీజైన ప్రభాస్ ప్రోమోతో ఈ ఎపిసోడ్‌పై ప్రేక్షకులలో తీవ్ర ఆసక్తి నెలకొంది. ఇది టెలికాస్ట్ అవకముందే.. మరో స్టార్ హీరో పవన్ కళ్యాణ్ రానున్నట్లు వార్తలు రావడంతో ప్రేక్షకులలో మరింత హైప్ క్రియేట్ అయింది. ఇప్పటి వరకు టాక్‌షోలకు రాని పవన్ తొలిసారిగా అన్‌స్టాపబుల్ షోకు రావడంతో ప్రేక్షకులలో క్యూరియాసిటీ పెరిగింది. పవన్‌ను, బాలయ్య ఎలాంటి ప్రశ్నలు అడుతాడా? అని అందరిలోనే ఆసక్తి నెలకొంది. ఈ షోకు పవన్‌తో పాటు దర్శకులు త్రివిక్రమ్, క్రిష్ రానున్నారు. తాజాగా అన్‌స్టాపబుల్ సెట్స్‌లోఎన్‌వికె పిఎస్‌వికె అంటూ ఏర్పాటు చేసిన ప్లెక్సీలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఎపిసోడ్ సంక్రాంతి కానుకగా రిలీజ్ కానున్నట్లు తెలుస్తుంది.

## పవన్ ఖుషీ కోసం అభిమానుల ఉత్సుకత

### 31న రీ రిలీజ్ కానున్న అలనాటి చిత్రం

కొన్ని సినిమాలకు ఎక్స్‌పైరీ డేట్ అంటూ ఉండదూ. ఎన్ని సార్లు చూసిన మళ్ళీ మళ్ళీ చూడాలని పిస్తుంటాయి. అలాంటి సినిమాల్లో 'ఖుషీ' ఒకటి. అప్పటికే ఐదు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో జోరుమీదున్న పవన్‌కు ఈ సినిమా డబుల్ హ్యాట్రిక్‌గా నిలిచింది. పవన్ డ్రెస్సింగ్ స్టైల్, హేయిర్ స్టైల్ అప్పట్‌లో ఓ ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. ఇక ఈ సినిమాలో పవన్-భూమిక కెమిస్ట్రీకి ఫిదా అవని ప్రేక్షకుడు లేడు. పేరుకు తమిళ దర్శకుడే అయిన.. ఎస్.జే సూర్య ఈ సినిమాను తెలుగు నెటీవిటీకి తగ్గట్లు మార్పులు చేసి మంచి మార్కులు కొట్టేశాడు. ఇక మణిశర్మ స్వర పరిచిన పాటలైతే ఇప్పటికి చెవులలో మార్మోగుతునే ఉన్నాయి. సినిమా రిలీజై 21ఏళ్ళయినా ఇప్పుడు చూసిన కొత్త ఫీల్ కలుగుతుంది. పవన్ అభిమానుల్లో జోష్ నింపడానికి ఈ సినిమా రీ-రిలీజ్‌కు సిద్ధమైంది. డిసెంబర్ 31న ఈ మూవీ పెద్ద ఎత్తున రీ-రిలీజ్ కాబోతుంది. కాగా ఇటీవలే ఈ సినిమా 4ఐ వెర్షన్ ట్రైలర్ విడులైంది. సిద్ధూ సిద్దార్థరాయ్ అంటూ పవన్ డైలాగ్స్, మేనరిజం, భూమికతో లవ్ ట్రాక్ సీన్స్ ఇలా అన్ని హంగులతో ట్రైలర్‌ను కలర్ ఫుల్‌గా కట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్రైలర్ ట్రెండింగ్‌లో ఉంది. ఇక ఇప్పటికే రీ-రిలీజైన జల్సా పలు రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. కాగా ఇప్పుడు ఖుషీ మరెన్ని సంచలనాలు సృష్టిస్తుందో అని అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.



# రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

### నేటి నుంచి రైతు ఖాతాలో రైతుబంధు డబ్బులు జమ

### జిల్లా రైతుబంధు బాధ్యులు సాంబారి కొమురయ్య

**చిగురుమామిడి డిసెంబర్ 27 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా సిఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని కరీంనగర్ జిల్లా రైతు బంధు జిల్లా బాధ్యులు సాంబారి కొమురయ్య అన్నారు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాంబారి కొమురయ్య మాట్లాడుతూ.... మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ ప్రాంతానికి గౌరవెల్లి రిజర్వాయర్ తో పాటు చిగురుమామిడి మండలంలోని లింకు కెనాల్ ద్వారా గత రెండు సంవత్సరాల నుండి ఓగులాపూర్ నుండి ఇందుర్తి గునుకుల పల్లె ముదిమాణిక్యం రామంచ ముల్కనూర్ సీతారాంపూర్ పిచుపల్లి రేకొండ తదితర గ్రామాల చెరువులు కుంటలు కెనాల్ నీటి ద్వారా నింపుతూ రెండు పంటలు వరి పంట రైతులు పండిస్తున్నారు అన్నారు. త్వరలోనే మిగతా గ్రామాలకు సైతం గౌరవెల్లి రిజర్వాయర్ ద్వారా అన్ని గ్రామాలకు సాగునీరు అందించడానికి ఎమ్మెల్యే సతీష్ కుమార్ పనిచేస్తున్నారన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం కు సాగునీరు అందించే గౌరవెల్లి రిజర్వాయర్ గుండెకాయ లాంటిది అలాగే తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో 24 గంటల విద్యుత్ తో పాటు రైతులకు రైతుబంధు రైతు బీమా ద్వారా మరణించిన ఒక్కొక్క రైతుకు ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా అందించడం జరిగిందన్నారు అలాగే మండలంలో రైతుబంధు 17 గ్రామాలకు గాను 12908 మంది రైతులు ప్రతి సంవత్సరం వానాకాలం యాసంగి రెండు పంటలకు పెట్టుబడి గాను రైతుబంధు ద్వారా 14 కోట్ల పది లక్షల 46 వేల 968 రూపాయలను



పొందుతున్నారు అన్నారు. రేపటినుండి ప్రతి రైతు ఖాతాలో రైతుబంధు ప్రతి ఒక్క రైతుకు ఎకరాల వారీగా రూపాయలు బ్యాంకుల ద్వారా జమవుతాయని తెలిపారు. ఆనాడు వలసలతో మెట్ట ప్రాంతంగా మారిన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో హుస్నాబాద్ ప్రాంతాన్ని మరో కోనసీమగా చేయడమే ఎమ్మెల్యే సతీష్ కుమార్ లక్ష్యం అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బెజ్జంకి అంజయ్య, గడ్డం అనిల్, కలిపాక కనకయ్య, పంది పెళ్లి తిరుపతి, అందె దేవేందర్, రాజయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై భాజపా ఆధ్వర్యంలో మహాధర్నా

**జనగామ డిసెంబర్ 27 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అన్ని జిల్లా కలెక్టరేట్ ఆఫీసుల ముందు రైతు సమస్యలపై భాజపా ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి మాట్లాడుతూ.... రైతుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు వెంటనే లక్ష రూపాయల రుణ మాఫీని చేయాలని, రైతులకు దిగుబండలా ఉన్న ధరణి పోర్టల్ వెంటనే ఎత్తివేయాలని, పాస్ పుస్తకాలు నేటికీ అందని నిరుపేద రైతులకు వెంటనే పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని, ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని, రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు లేకుండా చూడాలని అప్పుల భారంతో అలమటిస్తున్న రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవిఎల్‌ఎన్ రెడ్డి, ఉడుగుల రమేష్, బిజెపి రాష్ట్ర నాయకురాలు గాడిపెల్లి ప్రేమలత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బేజాడ బీరప్ప, రాజశేఖర్ దళిత మోర్చా రాష్ట్ర



ఉపాధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిచంద్రగుప్త, గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య, బక్క నాగరాజు, పాకనాటి దామోదర్ రెడ్డి, పాల్గొన్నారు.

# న్యాయం, ధర్మం కోసం ప్రజా పోరాటాలు ఆగవు

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు - చాడ వెంకటరెడ్డి

**భీమదేవరపల్లి డిసెంబర్ 27 (ప్రజామంటలు):** ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ముల్కనూరులోని ప్రెస్ క్లబ్ లో మాట్లాడారు. స్వాతంత్ర పోరాటంలో ఎలాంటి పాత్ర లేకుండా, బ్రిటిషోల్లకు మోకరిల్లిన ఆర్‌ఎస్‌ఎస్ బీజేపీ అధికారంలో ఉన్నాయన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న కమ్యూనిస్టు పార్టీ మాత్రం ఇప్పటికీ నిరంతరం ప్రజా సమస్యలపైనే పోరాడుతుందని వివరించారు. మోడీ ప్రభుత్వాన్ని దింపేందుకు కలసి వచ్చిన భావసారుప్యత గల పార్టీలతో పొత్తులకు సిద్ధమని అన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు శ్రీకారం చుట్టామని అన్నారు. భూములు లేని పేదలకు ఇళ్ల స్థలాల కొరకు ప్రభుత్వ భూమిని పంచాలని రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో తమ కార్యవర్గాన్ని విస్తరిస్తామన్నారు. తగిన బలమున్న చోట తామే పొత్తు ధర్మాన్ని పాటిస్తూ బరిలో ఉంటామన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజల పైన విపరీతంగా పన్నుల భారం మోపుతూ, నిత్యవసర సరుకులు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచాయన్నారు. సిపిఐ




ఎల్లప్పుడూ న్యాయబద్ధమైన సామాజిక భద్రత కోసం పోరాడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్, జిల్లా రైతు సంఘం నాయకులు కొంగల రామచంద్రారెడ్డి, మంచాల తిరుపతి రమాదేవి, ఆదరి రమేష్, టేకుమట్ల అశోక్ ఇతరులు పాల్గొన్నారు.



## వసూళ్లలో దూసుకుపోతున్న ధమాకా

రవితేజ ద్విపాత్రాభినయం చేసిన ధమాకా సినిమాకు త్రినాథ్‌రావు నక్కిన దర్శకత్వం వహించాడు. క్రాక్ తర్వాత రవితేజ నుండి ఆ రేంజ్ పర్ఫార్మెన్స్ చూడటంతో అభిమానుల సంతోషాలకు హద్దులు లేకుండా పోయాయి. ఇక శ్రీలీల తన నటన, డ్యాన్స్‌తో అందరిని ఆకట్టుకుంది. భీమ్స్ సిసిరోలియో తన బాణీలతో ప్రేక్షకులను సీట్లలో కూర్చోనివ్వలేదు. ఇప్పుడు రవితేజకు 'ధమాకా' బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. వరుస ఫెయిల్యూర్స్‌తో పట్టుకోల్పోయిన రవితేజ మార్కెట్ ఈ సినిమాతో మళ్లీ పుంజుకుంది. భారీ అంచనాల నడుమ గత శుక్రవారం రిలీజైన ఈ సినిమా మొదటి షో నుండి మిక్స్‌డ్ రివ్యూలను తెచ్చుకుంది. కానీ వసూళ్లలో మాత్రం జోరు చూపిస్తుంది. టాక్‌తో సంబంధంలేకుండా భారీ కలెక్షన్‌లు సాధిస్తూ బాక్సాఫీస్ దగ్గర రవితేజ సత్తా ఎంటో తెలియజేస్తుంది. రోజురోజుకు ఈ సినిమాపై ఆదరణ పెరుగుతూనే ఉంది.ధమాకా మూవీ నాలుగు రోజుల్లో నలభైకోట్ల గ్రాస్‌ను కలెక్ట్ చేసినట్లు లెక్కలుచెబుతున్నాయి. ఇంత త్వరగా 40కోట్ల గ్రాస్ కలెక్షన్లు క్రాక్ సినిమాకు కూడా రాలేవు. ఇలాగే దూసుకుపోతే త్వరలోనే వంద కోట్ల గ్రాస్ టచ్ చేసిన ఆశ్చర్యపోనక్కర్లేదు. పైగా ఈ సినిమాకు పోటీగా రిలీజైన 18పేజీస్ అంతంత మాత్రంగానే రాణిస్తుంది. అంతేకాక వచ్చే వారం కూడా చెప్పుకోదగ్గ సినిమాలేవి రిలీజ్ కావడం లేదు. దాంతో ధమాకా సినిమాకు మరో రెండు వారాల వరకు అసలు పోటీనే లేదు. ఈ లోపు నిర్మాతలు లాభాల బాట పట్టడం ఖాయం అంటున్నారు.




## 30న విడుదల అవుతున్న రాజయోగం

సాయి రోనక్, అంకిత సాహా, బిస్మి నాస్ హీరో హీరోయిన్లుగా రామ్ గణపతి రూపొందించిన చిత్రం 'రాజయోగం'. మణి లక్ష్మణ్ రావు నిర్మాత. ఈ నెల 30న సినిమా విడుదలవుతున్న సందర్భంగా దర్శకుడు రామ్ గణపతి మాట్లాడుతూ డ్రైవర్‌గా పనిచేసే హీరో, తన ఓనర్ స్థానంలో నాలుగు రోజులు స్టార్ హోటల్‌లో ఉంటే.. అక్కడ ఓ అమ్మాయితో ఏర్పడ్డ పరిచయం ఎలాంటి మార్పులకు దారితీసింది. వాళ్ల లైఫ్ ఎలా టర్న్ అయిందనేది ఇంటరెస్టింగ్‌గా తెరకెక్కించాం. వజ్రాల కోసం జరిగే వేట ఇది. అవి ఎవరికి దొరికాయి.. ఎవరికి 'రాజయోగం' పట్టిందనేది కథ. క్రైమ్ బ్యాక్‌డ్రాప్ అయినప్పటికీ యూత్‌కు నచ్చేలా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తీశాం. ఇంటర్వెల్ బ్యాంగ్‌తో పాటు ÷-లకైమాక్స్‌కు ముందు వచ్చే ట్విస్టులు, టర్న్‌లు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి. సాయి రోనక్‌లో ÷టైరే కాకుండా మంచి డ్యాన్సర్ కూడా ఉన్నాడు. రొమాంటిక్ సీన్స్ ఉన్నప్పటికీ ఎలాంటి వల్గారిటీ లేకుండా ప్లెజెంట్‌గా తీశాం. కచ్చితంగా అందరికీ నచ్చే సినిమా అవుతుంది' అన్నాడు.

# ముల్కనూర్ లో మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి సహాయం అందించిన మంజులరెడ్డి

**చిగురుమామిడి డిసెంబర్ 27 (ప్రజామంటలు):** భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి కోసం యాదవ సంఘము సభ్యులకి ఆర్థిక సహాయం అందించిన సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి. వారు మాట్లాడుతూ.... ఆలయ నిర్మాణంలో నన్ను భాగ్యసౌమ్యం చేసినందుకు సంతోషంగా ఉందని, ఆలయ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి దేవుడి ప్రతిష్ట ఘనంగా నిర్వహించాలన్నారు. ఆలయ నిర్మాణం కోసం సహాయం అడిగిన వెంటనే స్పందించి సహాయం చేసిన మంజులరెడ్డికి యాదవ సంఘము సభ్యులు ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దొంగల కోరయ్య, ఆధరి రవీందర్, దొండ మల్లయ్య, దొండ శ్రీనివాస్, కూకట్ల రాజయ్య, దొంగల వేణు, జక్కుల ఓదెలు, చేపూరి రమేష్, జక్కుల ఎల్లస్వామి. గిరబోయిన అఖిల్, జక్కుల సమ్మయ్య, జక్కుల ఐలయ్య, దొండ పోచయ్య, దొండ ఐలయ్య, దొండ బిక్షపతి, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## డెడికేషన్ ఆ ఇద్దరిలో చూశా

### చిరు, బాలయ్యలపై శేఖర్ మాస్టార్ ప్రశంసలు

టాలీవుడ్ టాప్ కొరియోగ్రాఫర్‌లలో శేఖర్ మాస్టర్ ఒకరు. చిన్న హీరోల దగ్గర్నుంచీ పెద్ద స్టార్స్ వరకు అందరితోనూ స్టెప్స్ వేయిస్తూ బిజీగా ఉన్నాడు. వచ్చే సంక్రాంతి తనకింకా పెద్ద పండుగ అంటున్నాడు. తను కొరియోగ్రఫీ చేసిన రెండు పెద్ద సినిమాలు వాల్తేరు వీరయ్య, వీర సింహారెడ్డి సంక్రాంతికి రిలీజ్ అవుతున్న సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ 'ఈ సినిమాలకు వర్క్ చేస్తున్నప్పుడు రెండూ పండక్కి వస్తాయని తెలీదు. అందుకే ఎలాంటి ప్రెజర్ లేకుండా పని చేశా. ఇప్పుడు రెండు సినిమాల నుంచి రోజుకో పాట రిలీజ్ అవడం ఆనందంగా ఉందన్నారు. 'వాల్తేరు వీరయ్య'లో అన్ని పాటలకు కొరియోగ్రఫీ చేశా. అలాగే 'వీరసింహా రెడ్డి'లో రెండు పాటలు చేశాను. చిరు, బాలయ్య.. ఇద్దరిలో ఉన్న యూనిక్ క్వాలిటీ డెడికేషన్. ఒక మూమెంట్ పూర్తయ్యేవరకూ రిలాక్స్ అవ్వరు. ఆ డెడికేషన్ ఇద్దరిలో చూశా. అలాగే టైమింగ్ సెన్స్ కూడా. వారిద్దరి దగ్గర నుండి నేర్చుకోవాల్సిన విషయాలివి. 'వాల్తేరు వీరయ్య' మెలోడి పాట కోసం ఫారిన్ వెళ్లాం. అక్కడ మైనస్ 10 డిగ్రీల చలిలో చిరంజీవి గారు, శ్రుతిహాసన్ డ్యాన్స్ చేశారు. అలాగే 'వీరసింహారెడ్డి'లోని సుగుణ సుందరి పాట కోసం టర్కీ వెళ్లాం. అక్కడ విపరీతమైన ఎండలో షూట్ చేశాం. విజువల్స్ అద్భుతంగా వచ్చాయి. ఇందులో బాలకృష్ణ చేసిన బెల్ట్, నాడ స్టెప్‌ని ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు' అని చెప్పాడు.







PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com